


సహజవనరుల యాజమాన్య కేంద్రం
ఎ.యం.ఆర్. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ
రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030.
ఫోన్ : 040-24015337, 24015959, వెబ్ సైట్ : www.amr-apard.ap.gov.in

# జీవనోపాధుల వనరుల కేంద్ర సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక




సహజవనరుల యాజమాన్య కేంద్రం
ఎ.యం.ఆర్. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ
రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030.

# శిక్షణా కరదీపిక సారాంశం

## ఉపోద్ఘాతము :

జీవనోపాధుల వనరుల కేంద్రాలు సుస్థిరంగా, విజయవంతంగా పనిచేయటానికి మంచి ఉద్దేశ్యాలు, లక్ష్యాలు నిర్ణయించుకోవడంతో పాటు వివిధ వనరులను సమకూర్చుకునే దిశగా వారి సేవల మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసుకోవడం ఎంతైనా అవసరం. వనరుల కేంద్రంలో ఉన్న సిబ్బంది ఇటువంటి ప్రణాళికలను సిద్ధం చేసుకునే దిశలో అవలంబించవలసిన పద్ధతులు, పరిస్థితులను అర్ధం చేసుకుని ఉండడం ముఖ్యం. ఈ కరదీపికలో ఆయా వనరుల కేంద్రాల నిర్వహణ అంటే, వాటి కార్యనిర్వహణలో భాగంగా వుండే కీలక అంశాలు, అవలంబించవలసిన విధి విధానాలను గురించి రూపొందించడం జరిగింది.

## ఉద్దేశ్యాలు :

శిక్షణ పూర్తయ్యేటప్పటికి అభ్యాసకులు కింది విషయాలపై అవగాహన పొంది వుంటారు.

1. జీవనోపాధుల వనరుల కేంద్రం ద్వారా అందించవలసిన సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళికల తయారిపై తద్వారా కార్యక్రమాల నిర్వహణ గురించి అవగాహన కలిగి వుంటారు.
2. ఇలా అందించే సేవలలో భాగంగా, వ్యాపార అభివృద్ధి ప్రణాళిక తయారీలోని వివిధ బహిర్గత, అంతర్గత పరిస్థితులు, అంశాల గురించి, వాటిని అనుకూలం చేసుకోవడంలో అవలంబించవలసిన విధివిధానాల గురించి క్షుణ్ణంగా తెలుసుకుంటారు.
3. జీవనోపాధుల వనరుల నిర్వహణలో వివిధ పాత్రధారులతో మెలగవలసిన పద్ధతులను తెలుసుకుంటారు. వారికి సేవలు అందించే క్రమంలో కేంద్ర విజన్, మిషన్‌ను దృష్టిలో ఉంచుకుని కేంద్ర పటిష్టతకు అనుసరించవలసిన మౌలిక విలువలను పాటిస్తారు.
4. సేవ, వ్యాపార అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అవసరమైన వ్యూహరచనను తయారుచేసుకుని తద్వారా ఎప్పటికప్పుడు చేయవలసిన కార్యక్రమాల నిర్వహణ సజావుగా జరిగే విధంగా తగిన జాగ్రత్తలు చేపట్టగలిగి వుంటారు.
5. జీవనోపాధుల వనరుల కేంద్రాలు పనిచేయు విధానాలకు ఈ కరదీపిక ఎంతో ఉపయోగపడేదిగా వుంటుంది. తద్వారా ఈ కేంద్రాలను గుర్తింపు పొందిన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలుగా రూపుదిద్దుకోవడానికి అవకాశం కలుగుతుంది.

## శిక్షణా కరదీపిక ఎవరికోసం?

జీవనోపాధుల వనరుల కేంద్రం కో–ఆర్డినేటర్లు, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్లు, అకౌంటెంట్‌లు.

**సమయం :** 5 నుండి 6 రోజులు

## ఫెసిలిటేటర్ చదవవలసిన ముఖ్య పత్రములు :

1. ఇప్పటివరకు జీవనోపాధుల వనరుల కేంద్రాలకు సంబంధించిన ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.లు
2. జీవనోపాధుల వనరుల కేంద్రం ఆపరేషనల్ మాన్యువల్
3. కేంద్ర విజన్, మిషన్ మరియు మౌలిక విలువలను తెలుసుకోవడంతో పాటు కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ముఖ్య సమాచారాన్ని తెలుసుకుని ఉండాలి.

## ఫెసిలిటేటర్‌కు సూచనలు :

1. ఫెసిలిటేటర్ తప్పనిసరిగా ఎ.పి.ఆర్.ఎల్.పి విధానం, అనుసరిస్తున్న పద్ధతులపై అవగాహన కలిగి వుండాలి.
2. ప్రతి సెషన్‌కు సంబంధిత రీడింగ్ మెటీరియల్‌ను సేకరించి చర్చించబడుతున్న అంశాలకు అనుగుణంగా అభ్యాసకులకు ఇవ్వాలి.
3. సెషన్స్‌లోని అంశాలు అభ్యాసకులు అవగాహన చేసుకున్నదీ లేనిదీ అంచనా వేస్తూ అవసరమైనచోట మరల విశదీకరించాలి.
4. అభ్యాసకుల అనుభవాల ద్వారా వచ్చిన విషయాలను చర్చించి అవసరమైన చోట మరికొన్ని విషయాలను జోడించడం ద్వారా సందేహాలు నివృత్తి చేయాలి.
5. సెషన్‌లో ఇచ్చిన సూచనలకు అనుసంధానంగా చర్చనీయాంశాలను మెటీరియల్‌ను ఒక క్రమపద్ధతిలో ముందుగా తయారుచేసుకోవాలి.
6. సెషన్‌లో పొందుపరిచిన అంశాలను వివిధ విధానములో చెప్పవచ్చును. కాని సెషన్ సారాంశం కోల్పోకుండా జాగ్రత్త వహించాలి.

# సెషన్ 1 : జీవనోపాధి వనరుల కేంద్రాలు ఉద్దేశ్యము - సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ఆవశ్యకత

**ఉద్దేశ్యము :**

ఈ సెషన్ పూర్తి అయ్యేటప్పటికి అభ్యాసకులు కింది అంశాలు తెలుసుకొని వుంటారు.

1. ఎల్.ఆర్.సి. ఉద్దేశ్యాలు
2. సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ఆవశ్యకత

| క్రమ సంఖ్య | విషయము | ఉపవిషయము | పద్ధతి | వస్తువులు/ పరికరాలు | సమయం |
|---|---|---|---|---|---|
| **1.** | **జీవనోపాధి వనరుల కేంద్ర ఉద్దేశ్యము** | ◆ ఎపిఆర్ఎల్పి విధానాలు ఏమిటి?<br>◆ జీవనోపాధి కేంద్రాల ఆవిర్భావం మరియు ఉద్దేశ్యాలు | ఐసిఎం కార్డు కలిపే పద్ధతి | కార్డులు | గం॥ ని॥<br>0 : 30 |
| **2.** | **సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ఆవశ్యకత** | ◆ జీవనోపాధి వనరుల కేంద్రాల పరిధిలో సేవలు మరియు వ్యాపార నిర్వచనం<br>◆ జీవనోపాధి వనరుల కేంద్రాలకు సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ఆవశ్యకత | | | 0 : 45 |

## 1. జీవనోపాధుల వనరుల కేంద్రం ఉద్దేశ్యాలు :

**స్టెప్-1 :** ఫెసిలిటేటర్ సెషన్ ప్రారంభించేముందు అభ్యాసకులకు ఆహ్వానం పలికి, సెషన్ ఉద్దేశ్యాలను వివరించిన తరువాత ప్రారంభించాలి.

**స్టెప్-2 :** అభ్యాసకులకు మూడురంగుల కార్డులను ఇచ్చి, ఒక్కొక్క కార్డుపై ఈ క్రింద తెలిపిన అంశాలకు సంబంధించినవిగా ఉండేలా విడివిడిగా వ్రాయమని చెప్పాలి.

- ఎ.పి.ఆర్.ఎల్.పి. ప్రాజెక్టు అమలులో ఆవిర్భవించిన మంచి పద్ధతులు
- జీవనోపాధి వనరుల కేంద్రాలు ఏర్పాటు చేయటంలో కల వెనక ప్రధాన ఉద్దేశ్యం
- జీవనోపాధి వనరుల కేంద్రాలు ప్రస్తుతం అమలుపరుస్తున్న ప్రధాన కార్యక్రమాలు, చేయగలిగిన వివిధ ఇతర కార్యక్రమాలు

**స్టెప్-3 :**

ఫెసిలిటేటర్ అభ్యాసకులను మూడు గ్రూపులుగా ఏర్పాటుచేసి ఒక్కొక్క గ్రూపు ఒక్కొక్క అంశానికి సంబంధించిన కార్డులు సేకరించి వాటిలోని అంశాల ఆధారంగా విభజించమని చెప్పాలి.

**స్టెప్-4 :**

ప్రతి గ్రూపు వారు సేకరించిన కార్డులను అంశాల ఆధారంగా విభజించిన తరువాత వాటిని బోర్డుపై అతికించాలి. తరువాత ఆ గ్రూపు ఆ అంశాలను 10 నిమిషాలు కూలంకషంగా చర్చించాలి.

**స్టెప్-5 :**

తరువాత ఒక్కొక్క గ్రూపు ఆ ఛార్టు ఆధారంగా అందరికీ ఆ అంశంపై ప్రెజెంటేషన్ ఇవ్వాలి.

ఫెసిలిటేటర్ గ్రూపు ప్రెజెంటేషన్‌లలోని అంశాలను పరిశీలించి ఈక్రింది అన్ని అంశాలు చర్చించబడేటట్లు ప్రోత్సహించాలి.

## ఎ.పి.ఆర్.ఎల్.పి. ప్రాజెక్టు విధానాలు అమలులో స్థాపించబడిన ఎల్.ఆర్.సి.ల కార్యనిర్వహణకు ఉద్దేశించిన మంచి పద్ధతులు :

- వాటర్‌షెడ్ కార్యక్రమాల అమలులో ప్రజా సంఘాల, వివిధ స్టేక్ హోల్డర్ల సామర్థ్య పెంపుదల ద్వారా (సిబిఒ) భాగస్వామ్యం పెంపొందించి ప్రజలు కార్యక్రమంలో చురుగ్గా పాలుపంచుకునేటట్లుగా నిర్ణయించడం.
- వివిధ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా భూమి అభివృద్ధిపైనే కాకుండా అన్ని సహజవనరుల అభివృద్ధిపైనా, వాటి ఆధారిత కార్యక్రమాల నిర్వహణలో ఉత్పాదక పెంపుదల, జీవనోపాధులను సుస్థిరం చేయు విధానాలపై దృష్టి కేంద్రీకరించడం.
- వాటర్‌షెడ్ కార్యక్రమాలతో పాటు పేదలు, నిరుపేదలు, సమానత్వం, జెండర్ అంశాల ఆధారంగా కార్యక్రమాలు రూపుదిద్దడం. వాటికి అవసరమైన చేయూతను అందించడం (ప్రణాళికలు, విశ్లేషణ, నిర్వహణ, అమలు విధానాలపై ఎప్పటికప్పుడు చర్యలు)
- వాటర్‌షెడ్ ప్లస్ కార్యక్రమాలు చేపట్టుట ద్వారా జీవనోపాధుల పెంపుదల లక్ష్యంగా పని చేయడం.

  సామర్థ్య పెంపుదల కార్యక్రమాలను వ్యవస్థీకృతం చేయడం – డి.సి.బి.సి మరియు ఎల్.ఆర్.సి.లు

- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి చేయడంపై ప్రత్యేకమైన శ్రద్ధ
- వేర్వేరు సంస్థలు, భాగస్వాముల మధ్య కన్వర్జెన్స్ (సమన్వయం) చేపట్టుట ద్వారా వనరులను సద్వినియోగం చేసేలా ప్రేరేపించుట
- పేదరిక నిర్మూలనా కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై విధానాలు ప్రభావితం చేయుట

## జీవనోపాధుల వనరుల కేంద్రాలను ఏర్పాటుచేయుటలో ఉద్దేశ్యం :

- ఎ.పి.ఆర్.ఎల్.పి. ప్రాజెక్టు అమలులో పొందిన మంచి అనుభవాలను, విధానాలను అన్ని జిల్లాలకు విస్తరింపచేయుట
- డిమాండ్ ఆధారిత సామర్ధ్యపెంపుదలను వ్యవస్థీకృతం చేయుట
- సహజవనరుల అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇతర జీవనోపాధి పెంపొందించే కార్యక్రమాల్లో నాణ్యమైన సామర్ధ్య పెంపుదల మరియు ఇతర సేవలను అందించుటకు.
- ప్రజల జీవనోపాధుల పెంపుదల కార్యక్రమాల్లో నిమగ్నమైన సంస్థలకు అవసరమైన సమాచారం, నైపుణ్యత మరియు ఇతర సేవలు అందించుటకు.
- ప్రాధమిక, ద్వితీయ భాగస్వాములకు వారి సంస్థలకు సామర్ధ్యాన్ని పెంపొందించుట ద్వారా వారి భాగస్వామ్యాన్ని కార్యక్రమాల అమలులో పెంపొందించుట. తద్వారా లక్ష్యసాధనకు కృషి చేయడం.

**స్టెప్-6 :**

ఫెసిలిటేటర్ జీవనోపాధుల వనరుల కేంద్రాలు చేపడుతున్న కార్యక్రమాలు పైన ఉదహరించిన ఉద్దేశ్యాలకు అనుగుణంగా ఎంతవరకూ వున్నాయనే అంశంపై చర్చను ప్రేరేపించాలి.

## 2. జీవనోపాధుల వనరుల కేంద్రాలకు బిడిపి ఆవశ్యకత :

**స్టెప్-1 :**

ఫెసిలిటేటర్ సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక తయారీప్రక్రియలో భాగంగా జీవనోపాధుల వనరుల కేంద్రాలు చేపట్టే సేవలు మరియు వ్యాపారంపై స్పష్టత అభ్యాసకులలో కల్గించాలి. ఎల్.ఆర్.సి.లో సేవలు మరియు వ్యాపారం అంటే ఏమిటో అభ్యాసకుల నుండి సమాధానాలు ఆహ్వానించి ఈక్రింది విధంగా క్రోడీకరించాలి.

**ఎల్.ఆర్.సి. పరిధిలో సేవలు మరియు వ్యాపారం నిర్వచనం :**

ఎల్.ఆర్.సి. ఏర్పాటులో వున్న ఉద్దేశ్యాలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకున్న విజన్, మిషన్‌లను

వాస్తవం చేసే దిశలో చేపట్టే కార్యక్రమాలు. ఈ కార్యక్రమాలు నిర్వహించుట ద్వారా ఎల్.ఆర్.సి. సుస్థిరంగా నడచుటకు కావలసిన వనరులు సమకూరుతాయి.

**స్టెప్-2 :**

ఫెసిలిటేటర్ ఈ క్రింద రెండు కేస్‌లను అభ్యాసకులకు వివరించాలి.

## కేస్-1 :

వరంగల్ జిల్లాలో సహకార వికాస సంస్థ డైరీ సహకార సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఏర్పాటుకు ముందునుండి సభ్యులతో సంఘం ఎందుకు ఏర్పాటుచేస్తున్నాము, చేయవలసిన వ్యాపారాలు మరియు బడ్జెట్ తయారీ వంటి అంశాలను పటిష్టంగా రూపొందించింది. దానివలన అందరు సభ్యులకు సహకారసంఘం తమకు ఏవిధంగా సేవలు అందించకలదు, పనిచేసే విధానం, మొ॥గు అన్ని అంశాలపై స్పష్టమైన అవగాహన కలగడం వలన రెట్టించిన ఉత్సాహంతో ఉమ్మడిగా సంఘ కార్యక్రమాన్ని భాగస్వాములు అయ్యారు. స్పష్టమైన ప్రణాళికలు దూరదృష్టితో ఏర్పాటు చేసుకోవడం వలన వ్యాపార అంచనాలను సౌలభ్యం చేసుకుంటూ లాభాలు గడిస్తూ ఉంది. ప్రస్తుతం సంస్థ 900 మంది సభ్యులతో 4 కోట్ల రూపాయల లావాదేవీతో గత ఆర్థిక సంవత్సరం 24 లక్షల ఆదాయం గడించగలిగింది.

## కేస్-2 :

వరంగల్ జిల్లాలోనే వేరే ఎన్.జి.ఓ. మహిళా సభ్యులలో మండలస్థాయి సమాఖ్యను ప్రోత్సహించింది. ఆ సంస్థ సభ్యులను అన్నిరకాల కార్యక్రమాలు భాగస్వాములను చేసింది. సంఘం నుండి అప్పులు ఇవ్వడం, సామాజికసమస్యల పరిష్కారం ఇలా అన్ని అంశాలలోను భాగస్వాములను చేసింది. కాలక్రమేణా సభ్యుల సహకారం సంఘానికి కొరవడింది. అప్పులు ఇచ్చేటప్పుడు మాత్రమే సభ్యులు హాజరు అవుతున్నారు. ఎన్.జి.ఓ. ఇచ్చిన గ్రాంటు అన్నిరకాల ఖర్చులకు వాడటం వలన సభ్యులకు అప్పులు ఇవ్వడానికి నిధులు అందుబాటులో లేవు. ఈదశలో ప్రస్తుతం మండల సంఘం నామమాత్రంగా పనిచేస్తుంది.

**స్టెప్-3 :**

ఫెసిలిటేటర్ రెండు కేస్‌లను విశ్లేషించమని అభ్యాసకులకు వివరించాలి. వచ్చిన విశ్లేషణల ఆధారంగా బి.డి.పి. సంస్థలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో ఈక్రింది అంశాలను వివరించాలి.

## సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ఆవశ్యకత :

- జీవనోపాధుల వనరుల కేంద్రాలు పనిచేసే దిశను స్పష్టంగా అందరికీ తెలియపరిచే విధంగా పేర్కొంటుంది.
- భాగస్వాములు, బహిర్గత వాతావరణం, అవకాశాలు, అవరోధాల దృష్టిలో ఉంచుకొని వ్యూహాలను నిర్దేశిస్తుంది.

- నిర్దేశించిన లక్ష్యాలవైపు పయనం సాగించుటకు చేపట్టవలసిన కార్యక్రమాల గూర్చి స్పష్టత ఇస్తుంది.
- ప్రణాళిక తయారుచేసుకోవడానికి, ప్రగతిని మదింపు చేయడానికి కావలసిన లక్ష్యాలను నిర్దేశించుటలో ఉపయోగపడుతుంది.
- బృందంలోని వ్యక్తులకు ప్రోత్సాహాన్నిస్తుంది.
- సంస్థ ప్రణాళికలను, ఆలోచనలను భాగస్వామ్యసంస్థలకు, కీలకవ్యక్తులకు వ్యక్తీకరిస్తుంది.
- కావలసిన వనరులు, ఖర్చులు, రాబడి అంచనాలు తయారుచేసుకోవడానికి ఉపయోగపడుతుంది.
- నిర్ణయాలు తీసుకోవడానికి ఆధారాన్ని కల్పిస్తుంది.

# సెషన్ 2 ః జీవనోపాధుల వనరుల కేంద్ర సేవలు మరియు వ్యాపారఅభివృద్ధి ప్రణాళిక (తయారి)లో అంశాలు

**ఉద్దేశ్యము ః** ఈ సెషన్ పూర్తి అయ్యే సమయానికి అభ్యాసకులు క్రింది విషయాలపై అవగాహన కలిగివుంటారు.

1. సేవ మరియు వ్యాపారం, అభివృద్ధిలపై అవసరమైన అవగాహన కలిగి వుంటారు.
2. సేవ మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక తయారుచేసే క్రమంలో వుండే ముఖ్య అంశాల గురించి తెలుసుకుంటారు.
3. సేవ, వ్యాపార అభివృద్ధి ప్రణాళిక అంశాల మధ్య గల సంబంధాలను, ప్రాముఖ్యతను, సమన్వయంతో అర్థం చేసుకుని విశ్లేషించగలుగుతారు.
4. సెషన్ చివరి దశకు చేరుకునేసరికి అభ్యాసకులు సేవలను అందించడంలో వ్యాపార అభివృద్ధి మరియు విస్తరణకు అవసరమైన ప్రణాళిక తయారీలో ఆలోచనలు, అవలంబనలో గమనించవలసిన విషయాలపై పూర్తి అవగాహనను కలిగివుంటారు.
5. జీవనోపాధుల వనరుల కేంద్రం సేవలను గుర్తించి, గుర్తించబడిన ప్రక్రియల ద్వారా ప్రణాళిక తయారు చేయగల్గుతారు.

| విషయము | ఉపవిషయము | ప్రక్రియ/పద్ధతి | సమయం |
|---|---|---|---|
| 1. సేవ మరియు వ్యాపార అభివృద్ధిలపై అవగాహన | సేవ అనగా నేమి?<br>వ్యాపారము అనగా నేమి?<br>సేవతో కూడిన వ్యాపారం ఎలా వుండాలి?<br>సేవతో కూడిన వ్యాపారసరళి దాని ప్రాముఖ్యత | శిక్షణలో భాగంగా హాలు అమరికను మార్చడం అవసరమైన పనులను చేయించడం<br>కేస్‌ల విశ్లేషణ | 1.30 |
| 2. సేవ, వ్యాపార అభివృద్ధి ప్రణాళికలో ముఖ్యమైన అంశాలు | ప్రణాళిక అనగా నేమి?<br>ప్రణాళిక ఆవశ్యకత<br>ప్రణాళికలోని వివిధ అంశాలు, వాటి మధ్య సమన్వయం,సంబంధ బాంధవ్యాలు | ఐ.ఎల్.ఎం.<br>కేస్‌ల విశ్లేషణ<br>భాగస్వామ్యపద్ధతిలో చర్చ<br>కట్ పీసెస్‌ల కార్డుల ఆట | 2.00 |
| 3. ప్రణాళిక తయారీలో ఒక ప్రక్రియ | ఎల్ఆర్‌సిలు వారి ప్రణాళికలను వారు తయారుచేసి వివిధ ప్రయత్నాలు, అంశాలను క్రోడీకరించి తద్వారా | 3/4 గ్రూపులకు వివిధ సైజులు, ఆధారాలు కలిగిన కార్డు ముక్కలను చెప్పబడిన ఆకారానికి తీసుకురావాలి | 3.00 |

## 1. సేవ మరియు వ్యాపార అభివృద్ధిలపై అవగాహన

**స్టెప్-1 :**

సాధారణంగా 3 రకాల సంస్థలను మన వ్యవస్థలో గమనిస్తూ వుంటాం. వాటిని అభ్యాసకులకు తెలియజేయాలి.

1. సేవాదృక్పథంతో పనిచేసే సంస్థలు. వీటినే ఛారిటీ సంస్థలు అని కూడా అంటారు.
2. వ్యాపారనిమిత్తం పనిచేసే సంస్థలు – ఇందుకు ఉదాహరణగా వివిధ ప్రయివేటు వ్యాపార సంస్థలుగా చెప్పవచ్చు.
3. సేవలు అందిస్తూ స్వయం సుస్థిరతను చేకూర్చుకునే సంస్థలు – వీటికి ఉదాహరణగా స్వయం సహాయక సంఘాలు, ప్రభుత్వేతర, ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు అని చెప్పవచ్చు.

**సేవ :**

సేవా దృక్పథంతో చేసే పనులు అత్యుత్తమమైన, ఉన్నతమైన భావనను కలిగివుంటాయి. ఇటువంటి పనులను చేసేటపుడు ఏవిధమైన ప్రతిఫలం ఆశించకుండా ముఖ్యమైన శ్రద్ధను ఫలితం మీదనే ఉంచడం జరుగుతుంది. ఇలా చేసే పనులకు ఎవరూ వెలకట్టలేని విధంగా వుంటాయి. ఇటువంటి పనులలో ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో కూడిన శ్రద్ధ వుంటుంది. వీరికి కావలసిన ఆర్థిక మరియు ఇతర వనరులను కార్యక్రమాల ద్వారా కాకుండా వేరే మార్గాల ద్వారా రూపొందించుకుంటారు. వారు సాధించవలసిన కార్యక్రమాలపై / పనులపై శ్రద్ధ ఎక్కువచూపుతూ ఫలితం ఉత్తమమైనదిగా ఉండేటట్లు శ్రద్ధ వహిస్తారు. తద్వారా వారి సంస్థలను అభివృద్ధి పరచుకుంటూ సమాజంలో వారి ఉనికిని చాటుకుంటారు.

ఉదా : మదర్ థెరిస్సా సేవా ట్రస్టు, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ మొ॥వి.

**వ్యాపారము :**

ఎదుటివారి లేదా ప్రజల అవసరాలను గుర్తించి వారి అవసరాలను తీర్చేక్రమంలో వెచ్చించే శ్రమ, ఆర్థిక, ఇతర వనరులను లెక్కగట్టి, అలా అయ్యే ఖర్చుకు (పెట్టుబడి) లాభాన్ని చేకూర్చే విధంగా ఆ వస్తువు లేదా వనరు లేదా అవసరం తీర్చే ప్రయత్నం ఈ ప్రక్రియలో జరుగుతుంది. ఈవిధానంలో ఎదుటివారి అవసరాలను తీర్చే క్రమంలో ఒక అంచనా ప్రకారం డబ్బు లేదా నగదు/ఆర్థిక వనరు రూపంలో ప్రతిఫలాన్ని ఆశించడం జరుగుతుంది. అంటే అవసరం తీర్చడంతోపాటు ప్రతిఫలాపేక్ష కూడా వుంటుంది. సాధారణంగా వ్యాపార ధోరణితో చేసే పనులు అధికమొత్తంలో ప్రతిఫలం ఉండేవిధంగా లావాదేవీలు రూపొందించబడతాయి. (వస్తువు తయారీలో) పెట్టే ఖర్చు తక్కువ – దానిపై ఆర్జించే డబ్బు ఎక్కువగానూ (వినియోగదారులనుండి) వసూలు చేయబడుతుంది. అనగా అందించబడే సేవల విలువల కన్నా ప్రతిఫలంగా ఆశించే విలువలు అధికంగా వుంటాయి. సాధారణంగా ఇటువంటి కార్యకలాపాలలో మౌలిక విలువలు, సామాజిక, మానసిక పర్యావరణ విలువలకు అంతగా ప్రాధాన్యత ఇవ్వబడదు.

ఉదా : కోకోకోలా, సెల్‌ఫోన్ మాన్యుఫాక్చరింగ్

కోకోకోలా లాంటి పదార్ధాల తయారీ, కంపెనీల, సెల్‌ఫోను, టి.వి.తయారీ కంపెనీలు మొ॥వి.

వ్యాపార సంస్థలు తయారుచేసే వస్తువులు, పరికరాల వలన కలిగే దుష్ఫలితాలను అభ్యాసకులకు వివరించాలి. ఈ క్రమంలో ఉత్పత్తికి కావలసిన పరికరాలు, ఉపయోగించే వనరులు, వాటి పునరుద్ధరణపై చర్యలు ఆయా సంస్థలు చేపడుతున్నాయో లేదో తెలియజేయాలి. దీనిద్వారా వాతావరణ మరియు ఆరోగ్యసమస్యలు ఏవిధంగా పెరిగిపోతున్నాయో తెలియజేయాలి.

**సేవతో కూడిన వ్యాపారము :**

సేవా దృక్పథంతో వ్యాపారం చేసే సంస్థలు వారు అందించవలసిన సహాయసహకారాలకు ప్రాధాన్యతను ఇస్తూ, కనీస స్థాయిలో ప్రతిఫలం ఆశించడం జరుగుతుంది. ఇక్కడ మొట్టమొదటిగా, చేసే ప్రతి పనిలోనూ భాగస్వామ్యం కలుగజేయడం జరుగుతుంది. ఇందులో ప్రాథమిక తరహా భాగస్వాములకు కలగవలసిన, చేకూర్చవలసిన ఫలితాలకు ముఖ్యమైన ప్రాధాన్యతను కలగజేస్తూ ఆ సంస్థ యొక్క, అందుకోసం పాటుపడే వ్యక్తుల యొక్క మనుగడకు సుస్థిరతకు భంగం కలుగకుండా ఉండేలా వారి ప్రణాళికలు రూపొందించబడతాయి, తయారుచేయబడతాయి.

ఉదా : స్వచ్ఛందసంస్థలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సేవాసంస్థలు, చేసే కార్యక్రమాలు, ఫలితాలు.

**వివిధ సంస్థల ప్రణాళికలు – వ్యాపార సరళిలో ప్రాముఖ్యత – ముఖ్యాంశాలు/ఆలోచనలు, ప్రగతి**



## స్టెప్ 3 : సేవ మరియు వ్యాపార అభివృద్ధిపై ఎల్.ఆర్.సి.లకు అవగాహన :

సెషన్ 1లో చెప్పబడినవిధంగా (ఎల్‌ఆర్‌సి) జీవనోపాధుల వనరుల కేంద్ర పరిధిలో నిర్వచించబడినటువంటి సేవలు, వ్యాపారం ఒక సామాజిక అభివృద్ధిని దృక్పథంగా పెట్టుకున్న సంస్థ యొక్క లక్ష్యాలు, లక్షణాలు, చేయవలసిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని వ్యాపార ప్రణాళికలను ఎలా తయారుచేయాలో ఉదహరించాలి.

ఇందులో భాగంగా శిక్షకులు ముఖ్యంగా ఈక్రింది విషయాలను తెలియజేయుటకు ప్రయత్నించాలి.

**శిక్షకునికి సూచనలు :**

1. సామాజిక అభివృద్ధి దృక్పథంతో పని చేయు సంస్థ – విజన్, మిషన్ / చేయు పని/ సాధించే, చేకూర్చే లాభాల ద్వారా (సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు పోవడానికి మరియు సంస్థ నడవడానికి అవసరమైన వనరులను అత్యవసర ఆర్థిక, ఇతర వనరులను సమకూర్చుకునే దిశలో) సుస్థిరతను సాధించుకునేలా వ్యాపార ప్రణాళికను తయారుచేయగలగడం ఎలాగో తెలియజేయబడాలి. (అంతర్గత మరియు బహిర్గత విశ్లేషణలను విపులంగా తెలియజేయాలి)

2. సామాజిక అభివృద్ధి దృక్పథంతో ఉన్న సంస్థలు వ్యాపార ప్రణాళికను తయారుచేసే పద్ధతిని, ఇతర లాభార్జిన దృక్పథంతో ఉన్న సంస్థల వ్యాపార ప్రణాళికను బేరీజువేసి ముఖ్యమైన వ్యత్యాసములను అభ్యాసకులకు వివరించాలి.

3. ఈ క్రమంలో ఎల్‌ఆర్‌సి సంస్థల ద్వారా సాధించవలసిన సామాజిక అభివృద్ధి వివిధ కోణాలలో – సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మానసిక మరియు పర్యావరణ సంబంధిత విషయాలలో పరిణతి ఉండే విధంగా అన్వయించి తెలియజేయాలి. వాటివలన కలిగే ఫలితం వివిధ రకాలుగా ఎలా వుంటుందో తెలియజేస్తూ ఈ విషయాలను కూలంకషంగా చర్చించాలి. భద్రత, ఆహారభద్రత, సామాజిక భద్రత, ఆర్థిక భద్రత, పర్యావరణ, వ్యక్తిగతభద్రత మొదలగునవి. తద్వారా సంస్థ నిర్వహించే పనుల ద్వారా ఒక ముఖ్య కోణంతో (వెల్ బీయింగ్‌నెస్) చూడగలిగేటట్లు చేయాలి. అంతేకాకుండా ఈక్రమంలో సంస్థను నడపడానికి అవసరమైన నిధులను, వివిధ వనరులను సమకూర్చుకునే ప్రయత్నం చేయాలి.

**ఇలా ఉండే సంస్థల మధ్య ముఖ్య వ్యత్యాసాలను ఈక్రింది విధంగా తెలియజేయాలి**

| సేవా సంస్థ | వ్యాపార సంస్థ | సేవతో కూడిన వ్యాపార సంస్థ |
|---|---|---|
| సేవయే ప్రధానం<br>అధిక శ్రమ<br>ఉత్తమ శ్రద్ధ<br>నాణ్యతకు ప్రాధాన్యత<br>బాధ్యత, మానవతను గుర్తెరగడం<br>మంచి ఫలితంపై దృష్టి కేంద్రీకరణ<br>లబ్ధిదారుని సౌలభ్యం ప్రధానం<br>లబ్ధిదారుని జీవనవిధానంలో మంచి మార్పు కోరడం<br>చేసే ఖర్చును సేవలు పొందినవారి ద్వారా అతి తక్కువగా పొందే ప్రయత్నం చేసారు. చాలా సమయాలలో అలాంటి రుసుమును అసలు ఆశించరు | తక్కువ శ్రమ – అధిక ప్రతిఫలం<br>తయారీదారుడు – వినియోగదారుడుపెట్టుబడిని లాభాల రూపంలో చూడడం<br>లావాదేవీల ప్రక్రియలో నాణ్యతకు తక్కువ ప్రాధాన్యత<br>వినియోగదారులపై కలిగే, వాతావరణంపై కలిగే దుష్ఫలితాల, దుష్ప్రభావాలపై ప్రాధాన్యత లేకపోవడం<br>వ్యాపార పెంపుదలపై ముఖ్య దృష్టి<br>వినియోగదారునికి అందించే సేవల అందింపు లేదా వస్తువు తయారీకి అయ్యే ఖర్చులను అధికమొత్తంలో లాభాలను జతచేసి తద్వారా స్వలాభాన్ని అధికం చేసుకుంటుంది | అందించే సేవలలో నాణ్యతకు ప్రమాణం<br>భాగస్వామ్యానికి ముఖ్య పాత్ర<br>సమాజ అభివృద్ధిలో పరస్పర బాధ్యతలను గుర్తెరిగి తదనుగుణంగా కార్యక్రమాలను చేపట్టడం<br>పరస్పర సహాయ సహకారాలకు ప్రాధాన్యత<br>అందించబడే, అందించే సేవలకు కనీస స్థాయిలో రుసుము చెల్లించుట మరియు పొందుట<br>సుస్థిరత దిశలో గమనాన్ని సాగించడం<br>మంచి సేవలను అందిస్తూ అందించిన సేవల ద్వారా సమాజంలో కలిగే ప్రతిఫలం ద్వారా సంస్థ ప్రగతిని సాధించుట<br>అందించే సేవలకు సరియైన వెలకట్టి, అట్టి వెలను అవసరాలను, ప్రాధాన్యతలను బట్టి తగ్గిస్తూ అట్టి రుసుముకు అతి తక్కువ రుసుమును సంస్థ గమనానికి జతచేసి ఆ విషయాలను వారికి వివరించి వసూలు చేయబడతాయి. |

## 2. సేవ మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళికలో భాగంగా తెలుసుకోవలసిన ముఖ్య అంశాలు:

**స్టెప్ 1 :** ప్రణాళిక గురించి, అందులోని ముఖ్య అంశాల గురించి చర్చించి వివరించడం.

**ప్రణాళిక :** వ్యక్తిగతంగాగానీ, సంస్థాపరంగాగానీ, నిర్దేశించిన ఉద్దేశాలను నెరవేర్చుకోవడానికి క్రమవరుసలో చేయవలసిన, రూపొందించిన పద్ధతులను ప్రణాళిక అని అంటారు.

ఇటువంటి ప్రణాళిక వివిధ అంశాలను కలిగి వుంటుంది. ఈ అంశాలను గుర్తించి వాటి విశ్లేషణ ద్వారా చేయవలసిన కార్యక్రమాలను, అవలంబించవలసిన పద్ధతులను, వ్యూహ ప్రతివ్యూహాలను ఆలోచించి, రూపొందించి తద్వారా ప్రణాళికను నెరవేర్చుకుంటూ రూపొందించిన ఉద్దేశాలను నెరవేర్చడంలో దోహదపడతాయి. అంటే ఈ క్రమము ఎలా (ఏ విధానాలు) లేదా పద్ధతుల ద్వారా, మన నిర్దేశిత ఉద్దేశాలను నెరవేర్చుకుంటామో తెలియజేయబడుతుంది. దీనిద్వారా ఆయా పద్ధతులను అనుసరించడానికి అవసరమైన

ఆర్థిక, రాజకీయ, సామాజిక, భౌతిక, సాంకేతిక, భౌగోళిక, వాతావరణ, పరిసరవనరులను సమకూర్చుకుని సమన్వయపరచుకోవడానికి దారి సుగమమవుతుంది.

ప్రణాళిక అనేది ఎలా చేయాలి? ప్రణాళికలోని వివిధ అంశాలు ఏవిధంగా వుంటాయో, వాటి సమన్వయంలో పాటించవలసిన, అనుసరించవలసిన పద్ధతులు, ఒక చట్రంలో రూపొందించినట్లయితే ఈక్రింది విధంగా వుంటాయి.

**సంస్థాగత ఏర్పాట్లు :**

1. విషయసూచిక /వివరణ
2. విజన్, మిషన్‌లను రూపొందించుట, తదనుగుణంగా ఇతర అంశాలను క్రోడీకరించుట
3. ఉద్దేశాలను ఏర్పరచుకొని తద్వారా ఇతర ప్రణాళికలను రూపొందించుట

**వ్యూహాలు :**

1. సామాజిక అభివృద్ధి కోణంలో చూడవలసిన అంశాలు, పరిస్థితుల విశ్లేషణ
2. ఎంపిక చేసిన / చేయబడిన పాత్రధారులు (ప్రథమ, రెండవ తరహా మరియు ఇతర) భాగస్వాముల విశ్లేషణ
3. కార్యక్రమాల రూపకల్పన

**విధి విధానాలు :**

1. చేయవలసిన, రూపొందించబడిన కార్యక్రమాలపై సమీక్ష
2. చేయదలచిన ప్రదేశ వాతావరణం – వాటి ప్రభావములు, సేవల డిమాండ్ విశ్లేషణ
3. ఎదుర్కోవలసిన మరియు సాధించవలసిన అంశాలపై సమీక్ష – శ్రద్ధ మరియు ప్రభావాలు – సానుకూల మరియు ప్రతికూల విషయాలు, అంశాలు
4. భాగస్వాముల అవసరాలు తీర్చుటలో పాటించవలసిన మెళకువలు / తీసుకోవలసిన జాగ్రత్తలు
5. ఆయా అవసరాలను తీర్చడంలో చేయవలసిన ప్రయత్నాలు, పద్ధతులు, కూర్పు
6. కావలసిన మానవ సంపదను విషయపరిజ్ఞానాన్ని పుస్తకాలు, ఇతర సాధనాల ద్వారా సేకరించుకోవడం, ఒనగూర్చుకోవడం
7. అవసరమైన నిధులు సమకూర్చుకోవడంలో తీసుకోవలసిన శ్రద్ధ, జాగ్రత్తలు, వాటి వినియోగంలో పాటించవలసిన పద్ధతులు, విధానాలు, కట్టుబాట్లు.

పైన ఉదహరించబడిన సంస్థాగత వాతావరణాన్ని బహిర్గత పరిస్థితులు మరియు అంతర్గత పరిస్థితులుగా

పేర్కొనవచ్చు. బహిర్గత పరిస్థితులను సంస్థలు నిర్వహించే సేవలు మరియు కార్యక్రమాలను సజావుగా నడపడానికి, తద్వారా లక్ష్యాలను ఛేదించడానికి అనువుగా పొందేటట్లు తీర్చిదిద్దుకోవాలి.

ఇటువంటి ప్రణాళిక ద్వారా కలిగే ముఖ్యమైన లాభాలు ఈక్రింది విధంగా గమనించవచ్చు.

ఇందులో ముఖ్యంగా వివిధ ఆలోచనలు, చేరవలసిన గమ్యం, కావలసిన / తీసుకోవలసిన చర్యలు మనకు సూచించబడతాయి. అంతేకాక మనం లక్ష్యసాధనలో పాటించవలసిన ముఖ్యమైన మౌలిక విలువలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.

**స్టెప్ 2 : వివిధ అంశాల క్రోడీకరణ :**

**ఈరకమైన ప్రణాళికా అంశాలలో ముఖ్యమైన విషయాలు సూచికల రూపంలో ఈక్రింది విధంగా వుంటాయి అని తెలియచేయాలి.**

- సూచికలను నిర్దేశాపరంగా ముందుగానే ఊహించుకునే అవకాశం కలుగుతుంది.
- ఎవరిని ఉద్దేశించి మనం ఈ కార్యక్రమాలు చేస్తున్నామో దానికి సంబంధించిన ఒక నమూనాను అర్థం చేసుకొని వారి పరిధిలో ఉన్న వివిధ ప్రథమ, ద్వితీయ తరహా వ్యక్తుల, సంస్థల సంబంధము, బాధ్యత, అవసరాలు మొ॥వి గమనించడం.
- ఎల్.ఆర్.సి.ల వ్యాపార సరళిలో వివిధ భాగస్వాముల సహజశైలి, విధానాల ద్వారా ప్రణాళికలో అవసరమైన మార్పులను తీసుకొని రావడం.
- కార్యక్రమాల అనుకూలతకు, వాటి నిర్వహణకు అవసరమైన ఆర్థిక, మానవ మరియు వ్యూహాత్మక ప్రణాళికలు, అవలంబించవలసిన పద్ధతులు నిర్ణయించుకోవడం.
- ప్రతికూల వాతావరణాన్ని అనుకూలంగా చేసుకోవడానికి అవలంబించవలసిన పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తలు
- ఇటువంటి సంస్థలను సుస్థిరమైనవిగా చేయడానికి అవసరమైన మానవవనరుల లభ్యత, వారి నైపుణ్యత, విజ్ఞాన అభివృద్ధి, అవసరమైన అనుభవం మరియు యాజమాన్య విధానాలు మెరుగుపరచుటకు, రూపకల్పన.

**స్టెప్ 3 : ప్రణాళికను క్రమపద్ధతిలో (ఫ్లో ఛార్ట్ ద్వారా) వ్యక్తీకరించుట :**

ఈవిధంగా జరిగే ప్రక్రియలో వ్యాపార ప్రణాళిక తయారుచేయడంలో ఉన్న ఉపయోగాలు, కార్యక్రమాలు నిర్వహించే క్రమమును, సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకునేవిధంగా అభ్యాసకులకు ఆలోచనలు కలిగేలాగా ప్రయత్నించాలి. ఈక్రమంలో వారిచేత ఆయా ఆలోచనలు, విషయాలు ఏయే అంశాలకు సంబంధించినవో వివరిస్తూ జయాపజయాలను, లాభనష్టాలను ఊహిస్తూ వాటివలన ఎల్ఆర్సిలపై కలిగే ప్రభావాన్ని అభ్యాసకులకు అర్థం అయ్యేటట్లు తెలియజేయాలి. ఈ విధానంలో క్రింది బొమ్మను ఉపయోగించుకోవచ్చు.

విజన్

మిషన్

ఉద్దేశ్యాలు

వ్యూహం

ప్రణాళిక

వివిధ కార్యక్రమాలు

వివిధ సంస్థలు, వాటి సహాయ సహకారం, సమకూర్పు

అవసరాలు , సమకూర్పు

వనరులు–లభ్యత

పోటీ తత్వం

సేవ, వ్యాపారసరళిలో వాతావరణం, అంచనాలు, పరిస్థితులు

ప్రభుత్వ విధి విధానాలు

ఇతర భాగస్వాములు,

ఊహలు,మార్గాలు, విధానాలు

చేయవలసిన కార్యక్రమాల రూపకల్పన

భాగస్వామ్యపద్ధతిలో లావాదేవీ, క్రయ, వ్యాపార విక్రయవిధానాలు/పద్ధతులు అవలంబించుట

మానవ వనరుల కూర్పు సమన్వయం

పర్యవేక్షణ

మౌలిక సదుపాయాలు

ఆర్థిక విధానాలు/పద్ధతులు ప్రణాళిక

ఇలాంటి ప్రక్రియను కొనసాగించే క్రమంలో చాలారకాల సమస్యలను ముందుగానే గుర్తించి వాటిని క్రమబద్ధీకరించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై దృష్టి సారించడానికి దోహదపడతాయి. అంతేకాకుండా ఈ ప్రక్రియలో ఎల్ఆర్సిల బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పుడు తీసుకునే చర్యల ద్వారా 'స్వంత భావన'ను కలిగిస్తుంది. కాబట్టి ఈ విధానాన్ని కొనసాగించే క్రమంలో వివిధ భాగస్వాములతో భాగస్వామ్యపద్ధతిలో కలిసి పనిచేసినపుడు బహిర్గత వాతావరణాన్ని అనుకూలంగా మార్చుకునే అవకాశం ఎంతో వుంది. కాబట్టి అటువంటి పరిస్థితులను కల్పించుకోవడంపై దృష్టి వుంచుకుని సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళికలను విశ్లేషించి చేసినపుడు అది ఆచరణకు సులభతరంగా వుంటుందని ఫెసిలిటేటర్ తెలియజేయాలి. లేదా ఈ సమయానికి వారికి అర్థం అయ్యిందో లేదో గమనించాలి.

**ఫెసిలిటేటర్‌కు సూచన :**

ఏదైనా ఒక పని చేయడంలో / చేసే క్రమంలో వ్యక్తులు తీసుకోవలసిన జాగ్రత్తలను, క్రమపద్ధతిని ఉదాహరణగా తెలియపరుస్తూ వాటి ప్రాముఖ్యతలను ఆయా అంశాల మధ్య కల సంబంధాలను అభ్యాసకులు గమనించేటట్లు చేయాలి.

ఉదా : (1) ఒక రైతు తన పొలంలో పంట పండించడానికి ఏర్పాటు చేసుకునే ప్రణాళిక ఎలా ఉంటుందో తెలియచేయమనాలి లేదా తన పంటకు కావలసిన ఎరువులను లేదా క్రిమిసంహారక మందులను తీసుకుని రావడానికి ప్రణాళిక (విధానము, పద్ధతులు, మార్గాలు)

2. ఒక వ్యాపార సంస్థ వినియోగదారుని అవసరాలను తీర్చడానికి పరిశ్రమను స్థాపించుట / అవసరమైన వస్తువులను సమకూర్చుకుంటూ అంతిమంగా ఎలా సంస్థ యొక్క ఉనికిని చాటిచెప్తూ సేవలను/అందించడానికి చేసే క్రమపద్ధతి/ప్రణాళికను అందరికీ వివరించమనాలి.

**3. ఎల్ఆర్సిల ప్రణాళిక తయారీ :**

ఎల్ఆర్సిల సేవ మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక తయారుచేయడంలో తెలుసుకోవలసిన అంశాలపై అవగాహన కలిగిన తరువాత అభ్యాసకులకు ఉత్తమ వ్యాపార ప్రణాళికలో ఉండవలసిన మంచి లక్షణాలపై మేధోమధనం జరిగేవిధంగా ప్రేరేపించాలి.

ఆ తరువాత అభ్యాసకులచే ఈ ప్రణాళికను (ఎల్ఆర్సిలను దృష్టిలో వుంచుకొని) తయారుచేయించే విధంగా ఫెసిలిటేట్ చేయాలి.

ఇందులో 2(బి)లో తెలిపిన విధంగా వివిధ అంశాలను ఈ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అంశాలను వివిధ రకాలుగా అనుభవంలోకి తీసుకుని రావడానికి ఫెసిలిటేటరు ప్రయత్నం చేయాలి.

**Assumptions :**

1. ఈ ప్రణాళిక తయారీ సమయానికి ఎల్ఆర్సిలకు విజన్, మిషన్ విధానాలు రూపొందించబడినాయి.
2. అదే తరహాలో కొన్ని ముఖ్య ఉద్దేశాలు కూడా రూపకల్పన చేయబడినాయి.
3. ప్రణాళికలోని వివిధ అంశాలపై అవసరమైన సూక్ష్మ విషయాలపై విపులమైన విధానంలో అవసరమైన అవగాహన తదుపరి సెషన్‌లలో తెలియచేయబడతాయి.

# సెషన్ 3 ః బహిర్గత పరిస్థితుల విశ్లేషణ

## ఉద్దేశ్యము ః

జీవనోపాధుల వనరుల కేంద్రాలకు సేవా మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళికను తయారుచేసే ప్రక్రియలో మొదటిదశగా బహిర్గత పరిస్థితుల విశ్లేషణ చేస్తారు.

| క్రమ సంఖ్య | విషయము | ఉపవిషయము | పద్ధతి | వస్తువులు/ పరికరాలు | సమయం |
|---|---|---|---|---|---|
| 1. | **సంస్థను ప్రభావితం చేయు పరిస్థితులు మరియు వాటి ప్రభావం** | ◆ సంస్థలోని అంశాలు<br>◆ సంస్థను ప్రభావితం చేయు పరిస్థితులు మరియు వాటి ప్రభావం<br>◆ బహిర్గత పరిస్థితుల విశ్లేషణ | | | 1:00 |
| 2. | **భాగస్వాముల విశ్లేషణ** | ◆ భాగస్వాములు ఎవరు?<br>◆ భాగస్వామ్య విశ్లేషణ ఎందుకు?<br>◆ ఎల్.ఆర్.సి. భాగస్వామ్యసంస్థల విశ్లేషణ | | | 1:30 |

## 1. సంస్థలోని అంశాలు మరియు సంస్థను ప్రభావితం చేయు పరిస్థితులు :

**స్టెప్-1 :**

సంస్థ మరియు వాటిలోని కీలక అంశాలపై అవగాహన అభ్యాసకులందరకూ కలిగేందుకు చర్చను ప్రేరేపించాలి. దీనికోసం ఈక్రింది కీలక ప్రశ్నలను ఉపయోగించాలి.

1. సంస్థ అంటే ఏమిటి?
2. సంస్థలో ఉండే కీలకమైన అంశాలు ఏమిటి?
3. సంస్థ నిర్వహించే వ్యాపార / కార్యక్రమాలను నిర్దేశించినవిధంగా సాగించేందుకు దోహదపడే అంశాలు ఏమిటి?

పై రెండు కీలకప్రశ్నలపై సమాధానాలను రాబడుతూ వాటిని ఈక్రింద చూపించిన పటంలో సరిపోలుస్తూ వివరించాలి.

### సాధారణ బహిర్గత పరిస్థితులు




## సంస్థను ప్రభావితం చేసే పరిస్థితులు :

సంస్థను ప్రభావితం చేసే వాతావరణాన్ని రెండు ప్రధాన విభాగాలుగా వర్గీకరించవచ్చును. సాధారణ బహిర్గత పరిస్థితులు మరియు సంస్థకు మాత్రమే పరిమితమైన ప్రత్యేక పరిస్థితులు.

- ఒక ప్రాంతంలోని అన్ని రకాలైన సంస్థలను ప్రభావితం చేయకలిగిన సామాజిక, ఆర్థిక, సాంకేతిక, సామాజిక, రాజకీయ మరియు సాంస్కృతిక పరిస్థితులను సాధారణ బహిర్గత పరిస్థితులుగా భావించవచ్చును. సాధారణ, బహిర్గత పరిస్థితులు సంస్థలు నిర్వర్తించే కార్యక్రమాలకు, అందించే సేవలకు, వాటి లక్ష్యాలకు అవకాశాలు లేక అవరోధాలు కల్పించేవిధంగా ప్రభావితం చేస్తాయి.

  సాధారణ బహిర్గత పరిస్థితులకు ఉదాహరణ : ఆంధ్రప్రదేశ్‌లో సామర్థ్యపెంపుదలకు ఏర్పడిన ప్రాధాన్యం

- సంస్థకు మాత్రమే వర్తించే ప్రత్యేకమైన పరిస్థితులు ఆ సంస్థ యొక్క కార్యక్రమాలు, ఉద్దేశ్యాలు, సేవలు, వనరులు మొ။గు వాటిపై ప్రత్యేకమైన ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ ప్రత్యేక పరిస్థితులు ఆ సంస్థకు భాగస్వాములు, సేవలు అందించే వారు లేక అందుకొనేవారితో ఉన్న సంబంధాలు. వేర్వేరు భాగస్వాములతో ఉన్న సంబంధాలు, పోటీదారులతో పోలిస్తే ఉన్న బలాబలాలు మొదలగునవి.

**స్టెప్-2 :**

పై రెండు రకాల పరిస్థితులు గూర్చి అభ్యాసకులకు వివరించి సంస్థ విజయాలు, అపజయాలు, పనితీరు, సాధించే ఫలితాలను ఈరెండు రకాల పరిస్థితులు ఏవిధంగా ప్రభావితం చేస్తాయో రకరకాల ఉదాహరణల ద్వారా వివరించాలి. ఉదా : సామర్థ్యపెంపుదల ఆవశ్యకతపై పెరిగిన అవగాహన ఎల్.ఆర్.సి.లుపై సానుకూలంగా ప్రభావం చూపుతుంది.

జిల్లా యంత్రాంగం టార్గెట్ ఛేదించే విధానం కార్యక్రమాల అమలుతీరును ప్రభావితం చేస్తుంది. దీనికి ఈ క్రింది పటాన్ని కూడా ఉపయోగించవచ్చు.

దీనికి ఈ క్రింది పటాన్ని కూడా ఉపయోగించవచ్చు.

## సంస్థను ప్రభావితం చేసే పరిస్థితులు :




పై పటం ద్వారా సంస్థ వ్యాపార ప్రణాళిక తయారుచేసేటపుడు పరిస్థితుల విశ్లేషణ అవసరం గూర్చి ఫెసిలిటేటర్ వివరించాలి.

## బహిర్గత పరిస్థితుల విశ్లేషణ :

**స్టెప్-1 :**

**అభ్యాసకులను గ్రూపులుగా విభజించాలి. ఈ గ్రూపులే ఈ వర్క్‌షాపు పూర్తయ్యేవరకు వేర్వేరు ఎక్సర్‌సైజులలో నిమగ్నమవుతాయి. ఫెసిలిటేటర్ గ్రూపులను విభజించునపుడు జిల్లాలనుగాని, ప్రాంతాలనుగాని పరిగణనలోకి తీసుకోవాలి.**

**స్టెప్-2 :**

ఫెసిలిటేటర్ బహిర్గత పరిస్థితులు విశ్లేషణ గ్రూపులలో ఎలా చేయాలో ఈక్రింది విధంగా వివరించాలి.

1. బహిర్గత పరిస్థితుల విశ్లేషణకు పరిధిని నిర్ధారించడం (భౌగోళిక పరిధి, సంస్థలు, నిర్వహించే కార్యక్రమాలు మొ॥వి)
2. జీవనోపాధి వనరుల కేంద్రాలను సానుకూలంగాకాని ప్రతికూలంగాగాని ప్రభావితం చేసే అన్ని అంశాలను ఈక్రింది విభాగాలవారీగా గుర్తించుట.

➪ భౌతిక – వాతావరణం, భౌగోళిక పరిస్థితులు, సహజవనరులు మొ॥వి.

➯ రాజకీయ – ప్రభుత్వ యంత్రాంగ ప్రాధాన్యతలు, స్థానిక యంత్రాంగం నాయకత్వం మొ॥వి.

➯ మౌలిక సదుపాయాలు – రవాణా, వసతి మొ॥వి.

➯ సామాజిక – స్థానిక పద్ధతులు, వేర్వేరు సముదాయాలు, ఆధిపత్యాలు, సాంప్రదాయాలు మొ॥వి.

➯ జెండర్/లింగ వివక్ష – స్త్రీ, పురుష సమానత్వం, కుల, వర్గ, సాంస్కృతిక సంబంధాలు మొ॥వి.

➯ ఆర్థిక – అందుబాటులో ఉన్న ఆర్థికవనరులు మార్కెట్, ఉపాధి మొ॥వి.

3. పై అంశాలకు సంబంధించి ఎల్.ఆర్.సి.లను ప్రభావితం చేసే అంశాలను మాత్రమే గుర్తించాలి.

**స్టెప్–3 :**

ఎల్.ఆర్.సి.లను ప్రభావితం చేసే అంశాలను గుర్తించిన తరువాత వీటిలో సానుకూలంగా మరియు ప్రతికూలంగా ప్రభావితం చేసే అంశాలను విభజించమని గ్రూపులకు ఫెసిలిటేటర్ సూచించాలి.

| సానుకూల అంశాలు | ప్రతికూల అంశాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |

**స్టెప్–4 :**

బహిర్గత పరిస్థితుల విశ్లేషణలో గుర్తించిన సానుకూల మరియు ప్రతికూల అంశాలను వివిధ విభాగాలుగా వర్గీకరించమని ఫెసిలిటేటర్ సూచనలు ఇవ్వాలి. వాటిని ప్రాముఖ్యత ఆధారంగా ప్రధానమైన 5 అవరోధాలు, 5 అవకాశాలను ప్రాధాన్యతాక్రమమును బట్టి గుర్తించుటకు గ్రూపులకు సూచనలు ఇవ్వాలి.

**స్టెప్–5 :**

ఎక్సర్‌సైజులను గ్రూపులు ప్రెజెంటేషన్ చేసిన తరువాత సానుకూల మరియు ప్రతికూల అంశాలు అవకాశాలు మరియు అవరోధాలుగా ఎలా పరిణమిస్తాయో అభ్యాసకులకు వివరించాలి.

**అవకాశాలు :** జీవనోపాధుల వనరుల కేంద్రాలు నిర్దేశించిన దిశగా, నిర్ణయించిన లక్ష్యాలను సాధించి విజన్‌ను సాకారం చేయడానికి దోహదపడే బహిర్గత పరిస్థితులు.

ఉదా : సామర్థ్య పెంపుదలకు పెరుగుతున్న డిమాండ్

గ్రామీణ అభివృద్ధికి పనిచేసే సిబ్బంది నైపుణ్యాలు, దృక్పథం తక్కువగా ఉండడం.

**అవరోధాలు :**

జీవనోపాధుల వనరుల కేంద్రాలు నిర్వహించే కార్యక్రమాలు మరియు నిర్దేశించిన లక్ష్యాల సాధనలో అడ్డుపడే బహిర్గత పరిస్థితులు.

ఉదా: కార్యక్రమాల అమలులో టార్గెట్ సాధించటంపై ప్రాధాన్యత

## 2. భాగస్వాముల విశ్లేషణ :

**స్టెప్-1 :**

బహిర్గత పరిస్థితుల విశ్లేషణలో భాగస్వాముల విశ్లేషణ అతి కీలకమైన భాగంగా వివరిస్తూ ఫెసిలిటేటర్ సెషన్‌ను ప్రారంభించాలి.

**స్టెప్-2 :**

భాగస్వాములు అంటే సంస్థకు ఎవరు అనే చర్చను ప్రేరేపించి అభ్యాసకుల సమాధానాలను ఈక్రింది విధంగా క్రోడీకరించాలి.

జీవనోపాధి వనరుల కేంద్రాలలో ఆసక్తి కలిగి ఉండి, వాటిద్వారా లబ్ధి పొందే, సేవలు పొందే, లాభం పొందే సంస్థలు, సహకరించే లేదా పోటీపడే వ్యక్తులు మరియు సంస్థలను భాగస్వాములుగా గుర్తించవచ్చు అన్న విషయాన్ని దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి.

**స్టెప్-3 :**

పైన నిర్వచించిన ప్రకారం భాగస్వాములును గుర్తించవలసిన అవసరాన్ని గురించి పెద్ద గ్రూపుతో చర్చ జరిపి దానిని ఈక్రింద విధంగా క్రోడీకరించాలి.

- జీవనోపాధి వనరుల కేంద్రాలులో భాగస్వాముల ఆసక్తిని గుర్తించడానికి.
- రాబోయే అవకాశాలు గుర్తించి సంబంధాలు నెలకొల్పుకొనుటకు, పటిష్టం చేసుకొనుటకు.
- జీవనోపాధి వనరుల కేంద్రాల కార్యక్రమ నాణ్యతను మరియు వైవిధ్యాన్ని వేర్వేరు భాగస్వాముల సహకారంతో పెంపొందించేందుకు.
- ఇతర సంస్థల మరియు వ్యక్తుల వ్యతిరేక ప్రభావాన్ని తగ్గించి, సానుకూల ప్రభావాన్ని పెంచేవిధంగా సంబంధాలను నెరపుటకు.
- సంస్థ వ్యూహాలలో భాగస్వాముల పాత్ర గుర్తించి తద్వారా అవసరమైన విషయాలలో వారి భాగస్వామ్యాన్ని చేకూర్చేందుకు ఉపయోగించుకోవచ్చు.

**స్టెప్-4 :**

ఫెసిలిటేటర్ అభ్యాసకులను గ్రూపులుగా విభజించి ఎల్.ఆర్.సి.లలో విశ్లేషణ ఈ క్రింద నమూనాలో చర్చ జరిపి చేయమని సూచన ఇవ్వాలి.

| కీలక భాగస్వాములు | భాగస్వామ్య సంస్థల కార్యక్రమాలు | పాత్ర | అవకాశాలు | పోటీ ద్వారా సహకరించేవారు | భాగస్వాములుగా చేయుటకు తీసుకోవలసిన చర్యలు |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

ఈ విశ్లేషణ చేయుటద్వారా సంస్థ బహిర్గత పరిస్థితులపై అవగాహన ఎలా వచ్చిందో అభ్యాసకులతో చెక్ చేసుకొని సెషన్‌ను ముగించాలి.

# సెషన్ 4 ః జీవనోపాధి వనరుల కేంద్రాలకు విజన్

## ఉద్దేశ్యము ః

జీవనోపాధుల వనరుల కేంద్రాలకు విజన్‌ను తయారుచేస్తారు.

| క్రమ సంఖ్య | విషయము | ఉపవిషయము | పద్ధతి |
|---|---|---|---|
| 1. | జీవనోపాధుల వనరుల కేంద్రాల విజన్ | ◆ విజన్‌పై అవగాహన<br>◆ విజన్ లక్షణాలు<br>◆ ఎల్.ఆర్.సి.కి విజన్ తయారుచేయుట | ఐ.ఎల్.ఎం.<br>ఐ.ఎల్.ఎం.<br>ఎక్సర్‌సైజ్ |

**స్టెప్-1 :**

ఫెసిలిటేటర్ విజన్ అంటే ఏమిటో చర్చ రేకెత్తించాలి. విజన్ అంటే ఏమిటీ అభ్యాసకుల నుండి వచ్చిన సమాధానాలను క్రోడీకరించి విజన్ నిర్వచనాన్ని మరియు విజన్‌కు ఉండాల్సిన లక్షణాలను గూర్చి వివరించాలి.

◆ విజన్ భవిష్యత్తులో మనం సాకారం చేయదలచుకున్న భవిష్యత్తును ప్రస్తుతకాలంలో ఇపుడు జరుగుతున్నట్లుగా వివరించడం. విజన్ స్టేట్‌మెంట్ మనం ఎక్కడకు వెళ్ళాలనుకున్నాము, అక్కడకు పయనించేసరికి అక్కడ ఎలా వుంటుంది అనే విషయం చిత్రీకరిస్తుంది. జీవనోపాధుల వనరుల కేంద్రానికి విజన్ స్ఫూర్తిని ఇస్తుంది.

**విజన్ :**

ప్రస్తుత వాస్తవ పరిస్థితిని మరింత మెరుగుపరచే, అభివృద్ధి చేసే లక్ష్యంతో కూడి, దానిని సాధించి తీరాలన్న భావన కలిగి ఒక పరిపూర్ణ భావం కలిగి వుండే వాక్యము.

**విజన్ లక్షణాలు :**

◆ స్థానికంగా ఉండే వేర్వేరు దృక్పథాలను, వైవిధ్యాలను ప్రతిబింబించేలా విశాలమైన పరిధిని కలిగి ఉంటుంది.

◆ సంస్థ కార్యక్రమాల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిని అందించేలా వుంటుంది.

◆ సులభంగా అర్థమయ్యేలా వుంటుంది.

◆ సంస్థలోని అందరు భాగస్వాములకు అర్థమై వుంటుంది. మరియు అందరూ విజన్ రూపకల్పనలో పాలుపంచుకొని వుంటారు.

**స్టెప్-2 :**

ఫెసిలిటేటర్ నిర్దేశించిన బృందాలలోకి అభ్యాసకులను పంపించి ఈ కరపత్రాన్ని అందించాలి.

**కరపత్రం - 1 :**

రాబోయే సంవత్సరంలో మీరు నిర్మించాలనుకునే అద్భుతమైన సంస్థను నిర్మించారు. మీరు మీ బృందంలో ఈక్రింది ప్రశ్నలకు ఈ సంస్థలో భాగంగా, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రాబోయే 5 సంవత్సరాలలో ఎలా ఉండబోతుందో, ఎలా ఉండాలనుకుంటున్నారో కలసి ఒక బృందంగా వూహించండి. ఈ చర్చలో ప్రతి ఒక్కరు ప్రతి ఒక ప్రశ్నకు వారి ఆలోచనలు పంచుకొనేలా ప్రేరేపించండి. బృందం ఉమ్మడి ఆలోచనలను ప్రతి ప్రశ్నకు ఒక పిప్‌ఛార్టుపై విడివిడిగా నమోదు చేయండి.

1. రాబోయే 5 సంవత్సరాలలో సంస్థ భాగస్వాములు ఎవరు? వారితో ఎలా పని చేస్తాము? వారి కార్యక్రమాలకు ఎలాంటి విలువను జోడించగలము.
2. మన సంస్థ ఎలాంటి గుర్తింపు కలిగి ఉంటుంది.
3. మనం సమాజానికి చేసే అతి ప్రత్యేకమైన సేవ ఏమిటి? మన కార్యక్రమాలు చేయడం ద్వారా సమాజంలో అప్పటికి కలిగి ఉండే ప్రభావం ఏమిటి?
4. మన సంస్థ రాబోయే 5 సం॥లలో ఏవిధంగా రూపుదిద్దుకుంటుంది?
5. మన సంస్థ అనుకూల పరిస్థితులను ఏవిధంగా ఉపయోగించుకుంటాము మరియు ప్రతికూల పరిస్థితులను ఎలా సానుకూలం చేసుకుంటాం లేదా ఎదుర్కొంటాం?
6. సంస్థ అంతర్గత వాతావరణం ఎలా వుంటుంది?
7. మన సంస్థ భవిష్యత్తు ఎలా వుంటుంది / ఎలా వుండాలని నిర్ణయించుకుందాం?
8. మన సంస్థ పేదరిక నిర్మూలనకు ఎలాంటి పాత్ర నిర్వహిస్తుంది?

**స్టెప్-3 :**

కరపత్రం ఆధారంగా బృందంలో చర్చ జరిగి ప్రశ్నలకు సమాధానాలు చర్చించిన తరువాత వాటిని ప్రెజెంటేషన్ చేయించాలి.

**స్టెప్-4 :**

ఫెసిలిటేటర్ ప్రెజెంటేషన్ పూర్తయిన తరువాత బృందాలను మళ్ళీ చర్చకు పంపించి ఈక్రింది సూచనలు ఇవ్వాలి.

- ప్రతి ప్రశ్నలో ఉన్న ప్రధానమైన అంశాలను గుర్తించాలి.

◆ విజన్‌ను నిర్వచనం, లక్షణాలను పరిగణనలోనికి తీసుకొని ప్రతి ప్రశ్నలో ఉండే ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని విజన్‌ను రూపొందించుట.

**స్టెప్-5 :**

ప్రతి గ్రూపు తయారుచేసిన విజన్‌ను ప్రజెంటేషన్ చేయించి వాటిని విజన్ లక్షణాలతో సరిపోలుస్తూ మిగతా గ్రూపుల సభ్యుల నుండి వారి అభిప్రాయాలను జోడించడానికి ఇవ్వడానికి ప్రోత్సహించాలి.

**స్టెప్-6 :**

ఫెసిలిటేటర్ ఈ దశలో వేర్వేరు సంస్థల యొక్క విజన్‌ను ప్రదర్శించుట ద్వారా సభ్యులకు విజన్‌ను పరిశీలించడానికి వాటిని బేరీజు వేయడానికి ప్రయత్నించాలి. వేర్వేరు సంస్థల విజన్ అభ్యాసకుల పరిశీలన నిమిత్తం

ఏపిమాస్ – సస్టెయిన్‌బుల్ సెల్ఫ్‌హెల్ప్ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా

బేసిక్స్ –

మైరాడ –

వీటితో పాటు అభ్యాసకులు వారికి తెలిసిన వేర్వేరు సంస్థల యొక్క విజన్‌ను తెలియజేసేటట్లు ప్రోత్సహించాలి.

**స్టెప్-7 :**

మళ్ళీ బృందాలను గ్రూపులలోకి పంపించి రూపొందించిన విజన్‌ను మెరుగుపరిచేలా ప్రోత్సహించాలి.

**ఫెసిలిటేటర్‌కు సూచన :**

ఈ చర్చలో విజన్‌కు, గోల్‌కు మధ్య భేదాలు, వాటి అర్థంపై అభ్యాసకులు సందేహాలు వ్యక్తం చేసే అవకాశం వుంది. గోల్ ఒక ప్రాజెక్టు సాధించే లక్ష్యాన్ని వ్యక్తీకరిస్తుంది మరియు ఒక నిర్దేశిత సమయానికి ఉంటుంది. విజన్ ఒక సంస్థకు దీర్ఘకాలానికి ఉంటుంది.

# సెషన్ 5 :    జీవనోపాధి వనరుల కేంద్రం మిషన్ మరియు విలువలు

## ఉద్దేశ్యము :

జీవనోపాధుల వనరుల కేంద్రాలకు మిషన్‌ను తయారుచేయడం మరియు పాటించాల్సిన విలువలు గుర్తిస్తారు.

| క్రమ సంఖ్య | విషయము | ఉపవిషయము | పద్ధతి | పరికరాలు | సమయం |
|---|---|---|---|---|---|
| **1.** | **జీవనోపాధివనరుల కేంద్రం మిషన్** | ◆ మిషన్ అంటే ఏమిట?<br>◆ మిషన్ లక్షణాలు<br>◆ మిషన్ తయారుచేయడం | ఐ.ఎల్.ఎం.<br>ఐ.ఎల్.ఎం.<br>ఎక్సర్‌సైజ్ | | |
| **2.** | **విలువలు** | ◆ విలువలు అంటే ఏమిటి?<br>◆ విలువల ఆవశ్యకత<br>◆ విలువలు పాటించే సంస్థ మరియు పాటించని సంస్థకు తేడాలు<br>◆ జీవనోపాధుల వనరుల కేంద్రాల విలువలు గుర్తించడం | ఐ.ఎల్.ఎం.<br>ఐ.ఎల్.ఎం.<br><br>కేస్‌స్టడీ<br>ఎక్సర్‌సైజ్ | | |

మిషన్ అనబడేది ఒక మార్గదర్శిగా చెప్పవచ్చు. విజన్‌ను సాకారం చేసుకోవడానికి అవలంబించే వివిధ పద్ధతులతో కూడిన విధానం లేదా విధానాలు. ఈ విధానాలు ముఖ్యమైనవిగా పేర్కొనబడుతూ వాటి లక్ష్యసాధనకు రకరకాల మార్గాల ఎంపిక ద్వారా వివిధ కార్యక్రమాల నిర్వహణను కొనసాగించడంలో ఒక మార్గదర్శిగా ఉపయోగపడతాయి.

### స్టెప్–1 :

అభ్యాసకులు విజన్‌ను ఏర్పాటు చేసిన తరువాత ఫెసిలిటేటర్ మిషన్ గురించి వివరించాలి.

“మిషన్ స్టేట్‌మెంట్, విజన్‌ను చేరుకోవడానికి సంస్థ ఏం చేస్తుందో తెలుపుతుంది. మిషన్ సంస్థ ఉద్దేశం మరియు నిర్వర్తించే కార్యక్రమాలు, అమలుపరిచే వ్యూహాలను స్పష్టపరుస్తుంది.

**సంస్థ మిషన్‌ను రూపొందించుటలో పరిగణనలోకి తీసుకోవలసిన అంశాలు :**

- ◆ మిషన్ క్లుప్తంగా ఉండాలి.
- ◆ కార్యక్రమాలు ఎలా అమలుపరిచే విధి విధానాలలో స్పష్టత ఇవ్వాలి.

- ఫలితాలు ఏం సాధిస్తామో వాటిని స్టేట్‌మెంట్‌గా వివరించాలి.
- పరిధి విస్తృతంగా ఉండాలి.

సంస్థ మిషనను ఒక విస్తృతమైన వ్యూహంగా అభ్యాసకులకు పరిచయం చేయాలి.

**స్టెప్-2 :**

వివరణ పూర్తయ్యాక అభ్యాసకులకు వారు అభివృద్ధి చేసిన విజన్‌కు మిషన్ స్టేట్‌మెంట్‌ను అభివృద్ధి చేయడానికి బృందాలలోకి పంపించాలి.

**స్టెప్-3 :**

ఈ బృందాలు ఈక్రింది కీలకప్రశ్నల ఆధారంగా చర్చ జరిపి మిషన్ రూపొందించడానికి ప్రోత్సహించాలి.

1. జీవనోపాధుల వనరుల కేంద్రం తాను నిర్దేశించుకొన్న విజన్‌ను సాకారం చేసుకోవడానికి.
2. సంస్థ ఉద్దేశ్యాలను నెరవేరుస్తుంది.

**ఫెసిలిటేటర్‌కు సూచన :**

మిషన్ స్టేట్‌మెంట్‌లో ఎల్.ఆర్.సి. ఏం చేస్తుంది, తన ఉద్దేశ్యాలను ఏ వ్యూహాలను ఏ పద్ధతులు అమలుపరచడం ద్వారా నెరవేరుస్తుంది అనే విషయాలు వుండే విధంగా ఫెసిలిటేటర్ ప్రోత్సహించాలి.

**స్టెప్-4 :**

బృందాలు వారు తయారుచేసిన మిషన్‌ను మిగతా బృందంవారితో పరిశీలింపచేయడంతో పాటు వేర్వేరు సంస్థల మిషన్ స్టేట్‌మెంట్‌ను ఉదాహరణగా ప్రదర్శించాలి.

**ఏపిమాస్ :**

1. స్వయం సహాయక సంఘాలు పటిష్టపడడానికి అవసరమైన నాణ్యతాపరమైన సేవలు అందించడంలో దోహదపడే సంస్థలను ఉత్తేజపరచి అలా జరిగేటట్లు చేయడం.
2. మహిళా అభివృద్ధి మరియు సాధికారతకు దోహదపడే గ్రామసంఘాలకు మరియు ఇతర ప్రజాసంఘాలకు ఆర్థికవ్యవస్థ, జీవనోపాధి వ్యవస్థలను విస్తృతం చేయడం ద్వారా వాటి స్వయంసంవృద్ధికి దోహదపడేటట్లు ప్రయత్నాలు సాగించడం.
3. ప్రభుత్వ, ప్రభుత్వేతర విధానాలను కూలంకషంగా పరిశీలించడం ద్వారా ప్రజా ప్రయోజనాలను, సంఘాల పటిష్టతను దృష్టిలో ఉంచుకుని వాటి అమలులో నోచుకోవలసిన మార్పుకు ప్రయత్నించడం.

బేసిక్స్

మైరాడా

ఈ ఉదాహరణ ఆధారంగా బృందాలు వారు తయారుచేసిన మిషన్‌ను మెరుగుపర్చేలా సూచనలు ఇవ్వాలి.

**విలువలు :**

సంస్థను మంచి ఉద్దేశాలను నెరవేర్చడానికి స్థాపించినపుడు కొన్ని సంస్థాగతమైన విలువలను ఏర్పరచుకోవడం జరుగుతుంది. అటువంటి విలువలు ఆ సంస్థలో పనిచేసే వ్యక్తులు పాటించి తీరాలి.

ఇవి సంస్థ పనిచేసే క్రమంలో కొన్ని నియమ నిబంధనలను, పద్ధతులను, రాజీలేని సూత్రాలను తెలియచేస్తుంది. ఈ విలువల ద్వారా సంస్థకు మంచి పేరు వస్తుంది.

**స్టెప్-2 :**

విజన్ మరియు మిషన్‌ను రూపొందించిన తరువాత సంస్థాగత విలువలు ఆవశ్యకత గూర్చి చర్చను ప్రారంభించాలి. ముందుగా విలువల అర్థం గూర్చి అందరికీ ఒకే అవగాహన కల్గించుటకు ఫెసిలిటేటర్ చర్చ ప్రేరేపించాలి.

- విలువలు ఎలాంటి పరిస్థితులలోనైనా పాటించే విధివిధానాలు
- విలువలు సంస్థలో దైనందిన కార్యక్రమాలు ఏవిధంగా నిర్వర్తిసాము అనే విషయాన్ని ఎటువంటి అనైతికతకు దారితీయకుండా దిశను నిర్దేశిస్తాయి.
- విలువలు వ్యక్తిగత విధానాల ప్రదర్శన ద్వారా తెలియచేయబడతాయి.
- విలువలు ఒక కీలకమైన, భావవ్యక్తీకరణ పదజాలం ద్వారా బహిర్గతపరచడం జరుగుతుంది.

సంస్థ యొక్క విజన్‌ను మిషన్‌ను సాకారం చేసుకోవడానికి సంస్థలో అందరు సభ్యులు నమ్మే అంశాలు మరియు పాటించే పద్ధతులు, కలిగి వుండే నమ్మకాలు కాబట్టి వాటిని గుర్తించడం అత్యంత ప్రాముఖ్యమైన అంశం.

**స్టెప్-3 :**

ఫెసిలిటేటర్ ఈక్రింది రెండు స్వయం సహాయక సంఘాల కేస్‌లను అభ్యాసకులకు ఇచ్చి విలువలు పాటించే సంస్థ మరియు పాటించని సంస్థకు గల తేడాలను గుర్తించమని సూచనలు ఇవ్వాలి.

ఉదా : ఎవరికి సేవలు చేయాలి?

ఎంత రుసుము వసూలు చేయాలి?

నాణ్యతాపరమైన అంశాలను ఎలా చేరుకోవాలి?

అభివృద్ధిలో మన ముఖ్యపాత్ర ఎలా వుండాలి?

**ఒక సంస్థకు ఉండవలసిన విలువలు ఏమిటి?**

సాంకేతిక సంస్థకు ఉండవలసిన విలువలు ఏమిటి?

ఆర్థిక సంస్థకు ఉండవలసిన విలువలు ఏమిటి?

నైతిక సంస్థకు ఉండవలసిన విలువలు ఏమిటి?

మౌలిక సంస్థకు ఉండవలసిన విలువలు ఏమిటి?

సామాజిక సంస్థకు ఉండవలసిన విలువలు ఏమిటి?

రాజకీయ సంస్థకు ఉండవలసిన విలువలు ఏమిటి?

పర్యావరణ సంస్థకు ఉండవలసిన విలువలు ఏమిటి?

This is reflecting more about Institutional & Process mechanism

(1) Transparancy

(2) Trust on each other - mis - trust

(3) Dis respect

**కేస్ - 1 :**

దుర్గ ఎస్.హెచ్.జి.లో 15 మంది సభ్యులున్నారు. వారి సంఘంలో అన్ని లావాదేవీలు మీటింగులో జరుగుతాయి. సంగంలో జరిగే జమాఖర్చుల వివరాలు పారదర్శకంగా అందరికీ అందుబాటులో ఉంటాయి. సమస్యలు వచ్చినపుడు సభ్యులు సామరస్యంగా పరిష్కరించుకుంటారు. సభ్యుల మధ్య సంఘీభావం వుంటుంది. వీటన్నింటివలన సంఘంలో ఉమ్మడినిధి పెరగడం, బ్యాంకులో అప్పులు తీసుకొని సక్రమంగా తిరిగి చెల్లించడం తద్వారా జీవనోపాది కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

**కేస్ - 2 :**

లక్ష్మీ ఎస్.హెచ్.జి.లో 13 మంది సభ్యులున్నారు. సంఘంలో నాయకులు అన్నీ నిర్ణయిస్తారు. సంఘంలో లావాదేవీలపై స్పష్టత లేనందున సభ్యులు పొదుపు చేయడానికి సందేహిస్తారు. విషయాలు, లావాదేవీలపై పారదర్శకత లేనందువలన సభ్యులు, నాయకుల మధ్య పరస్పర అపనమ్మకం ఉంటుంది. తద్వారా ఆ గ్రూపులో పొదుపు పంచుకోవడం, సంఘంలో ఉమ్మడినిధి లేనందువలన బ్యాంకు అప్పు దొరక్కపోవడం వలన సభ్యులు ఎలాంటి ప్రయోజనం ఎస్.హెచ్.జి. ద్వారా పొందలేకపోయారు.

**స్టెప్ - 4 :**

ఈ కేస్‌లను విశ్లేషించి పెద్దగ్రూపులో చర్చ జరుపుట ద్వారా విలువలు పాటించే సంస్థకు మరియు విలువలు పాటించని సంస్థకు భేదాలను అభ్యాసకులచే గుర్తించి ఈక్రిందివిధంగా క్రోడీకరించాలి.

| విలువలు పాటించే సంస్థ | విలువలు పాటించని సంస్థ |
|---|---|
| సంస్థలోని బృందంలో పరస్పర గౌరవం వుంటుంది | బృందంతో సభ్యుల మధ్య పరస్పర అపనమ్మకం వుంటుంది. |
| సంస్థ భాగస్వాములతో కార్యక్రమాలు నిర్వర్తించడంలో పారదర్శకత వుంటుంది. | కార్యక్రమాలలో పారదర్శకత వుండదు |
| సంస్థ విజన్ సాకారం చేయడానికి అందరూ కలిసి ప్రయత్నిస్తారు. | సంస్థాగతంగా విలువలు పాటిస్తామని పేర్కొన్నా వాటిపై నిబద్ధత వుండదు. |
| నిజాయితీగా మాట్లాడడానికి, సమాచారం వెల్లడించడానికి అవకాశం వుంటుంది. | దాపరికం వుంటుంది. |

**స్టెప్ - 5 :**

అభ్యాసకులను బృందంలోకి పంపించి ఎల్.ఆర్.సి.లో పాటించే విలువలను ఈక్రింది స్టెప్‌ల ద్వారా గుర్తించేటట్లు చేయాలి.

- అందరు సభ్యులు తాము నమ్మి పాటించే అతి ప్రధానమైన 5 విలువలు గుర్తించుట
- అందరు సభ్యుల విలువలు గ్రూపులో పంచుకున్న తరువాత ఎక్కువమంది నమ్మే 5-6 విలువలను గుర్తించుట
- ప్రాధాన్యతాక్రమంలో గుర్తించిన 5-6 విలువలతో పాటు విజన్‌ను సాకారం చేసుకోవడానికి ఇంకా ఏ విలువలు పాటించాలో నిర్ణయించుకొనుట

## సెషన్ - 6 : జీవనోపాధుల వనరుల కేంద్రం - మానవ వనరుల ప్రణాళిక

**ఉద్దేశం :**

**ఈ సెషన్ ముగిసేటప్పటికి అభ్యాసకులు తమ జీవనోపాధుల వనరుల కేంద్రం యొక్క మానవ వనరుల ప్రణాళికను తయారుచేస్తారు.**

| క్రమ సంఖ్య | విషయము | ఉపవిషయము | విధానము/ పద్ధతి | పరికరాలు | సమయం |
|---|---|---|---|---|---|
| 1. | మానవ వనరుల ప్రణాళిక తయారీ | ప్రస్తుత మానవ వనరుల విశ్లేషణ | ఐఎల్ఎం చిన్న గ్రూపు చర్చ | బోర్డు, ఛార్ట్స్, మార్కర్స్ | 30 ని॥లు |
| | | మానవ వనరుల అంచనా | ఐఎల్ఎం చిన్న గ్రూపు చర్చ | బోర్డు, ఛార్ట్స్, మార్కర్స్ | 60 ని॥లు |
| | | మానవవనరుల పాత్ర, బాధ్యతలు | ఐఎల్ఎం చిన్న గ్రూపు చర్చ | బోర్డు, ఛార్ట్స్, మార్కర్స్ | 1గంట 30 ని॥లు |
| | | మానవ వనరుల నియామకం | ఐఎల్ఎం చిన్న గ్రూపు చర్చ | బోర్డు, ఛార్ట్స్, మార్కర్స్ | 20 ని॥లు |
| | | శిక్షణా ప్రణాళిక | ఐఎల్ఎం చిన్న గ్రూపు చర్చ | బోర్డు, ఛార్ట్స్, మార్కర్స్ | 30 ని॥లు |
| | | మానవ వనరుల బడ్జెట్ | ఐఎల్ఎం చిన్న గ్రూపు చర్చ | బోర్డు, ఛార్ట్స్, మార్కర్స్ | 1 గంట |

**స్టెప్ 1 :**

ఫెసిలిటేటర్ అభ్యాసకులను ఈక్రింది కీలక ప్రశ్నల ద్వారా ఎల్.ఆర్.సి.లో ప్రస్తుతం మానవ వనరుల విశ్లేషణ చూపాలి.

1. ప్రస్తుతం ఎల్.ఆర్.సి.ఎస్.లో చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి?
2. ఆయా కార్యక్రమాల నిర్వహణకు ఎంతమంది ఎటువంటి చదువు, ప్రావీణ్యత, అనుభవము, ప్రతిభ కలిగిన వ్యక్తులు అవసరం అవుతారు? అటువంటి వ్యక్తులను ఆ సంస్థ కలిగి ఉన్నదా?
3. ఎవరు ఎవరు ఎటువంటి పాత్రలను వహిస్తున్నారు?
4. వాళ్ళు నిర్వర్తిస్తున్న బాధ్యతలు ఏమిటి?

5. వారు ఏ సంస్థలతో/క్రై పని చేస్తున్నారు?

6. కార్యనిర్వహణకు బయటినుంచి అవసరమైన ఇతర వ్యక్తులను ఏవిధంగా వినియోగించుకునే ప్రయత్నాలు చేయాలి?

ఈ ప్రశ్నల ద్వారా అభ్యాసకులలో చర్చను ప్రేరేపించాలి. ప్రతి ప్రశ్నకు రకరకాలైన జవాబులు వస్తాయి. వచ్చే జవాబులను బోర్డుపై వ్రాయాలి. తదుపరి అభ్యాసకులను చిన్న బృందాలుగా తమ యొక్క జిల్లాల వారీగా విభజించి క్రింద పొందుపరచిన విధంగా తమ చర్చను ఛార్టుపై వ్రాసి ప్రదర్శించమనండి.

## మానవ వనరుల ప్రస్తుత విశ్లేషణ

| Designation ఎవరు | No. ఎంతమంది | Roles పాత్రలు | Responsibilities బాధ్యతలు | Stakeholder/Party ఎవరికై/తో |
|---|---|---|---|---|
| | | | | |

దీనికంతటికి 30 నిమిషాల సమయం కేటాయించి ప్రదర్శనలను ప్రతి బృందం ప్రతి ఒక్కరి బృందానిది నిశితంగా పరిశీలించమనండి. తదుపరి ఒక ప్రదర్శనకు ఇంకొక ప్రదర్శనకు వున్న వ్యత్యాసం ఏమిటి అని అడగండి. వచ్చిన జవాబులను బోర్డుపై వ్రాయండి.

**స్టెప్ 2 :**

పై సెషన్‌లో వచ్చిన చర్చను సంస్థ యొక్క విజన్, మిషన్‌ల ఆధారంగా మానవ వనరుల వ్యత్యాసం వస్తుంది" అని క్రోడీకరించండి. తరువాత ఎల్ఆర్‌సిఎస్‌ల విజన్, మిషన్, స్ట్రాటజీస్ (అవలంబనా పద్ధతులను) కార్యరూపం దాల్చడానికి ప్రస్తుతం వున్న మానవ వనరులు సరిపోతాయా? అని ప్రశ్నించండి. వాళ్ళు ఇచ్చే జవాబులను ఆధారం చేసుకొని వారు ఏవిధంగా నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోండి. మానవ వనరులకు మరియు మనం చేయవలసిన కార్యక్రమాలకు దగ్గర సంబంధం వుంది అని చెప్పి, జిల్లాలవారీగా క్రింద పొందుపరచిన పట్టిక ద్వారా చర్చ జరిపి విషయాన్ని క్రోడీకరించమనండి.

| నిర్వర్తించవలసిన | మొదటిసంవత్సరం | | | రెండవ సంవత్సరం | | | మూడవ సంవత్సరం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కార్యక్రమములు | **Units**<br>ఎన్ని | **Staff 1**<br>**Persondayday** | **Staff 2**<br>**Personday** | **Units** | **S1** | **S2** | **Units** | **S1** | **S2** |
| 1. సాధారణ<br>యాజమాన్యం<br>ఎ)<br>బి)<br>సి) | | | | | | | | | |
| 2. కార్యాలయ<br>సిబ్బంది<br>ఎ)<br>బి)<br>సి) | | | | | | | | | |
| 3. కార్యక్రమ<br>నిర్వహణ<br>ఎ)<br>బి)<br>సి) | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | |
| సం॥ర కాలంలో<br>పనిదినములు | | | | | | | | | |
| అవసరమైన మానవ<br>వనరుల సంఖ్య | | | | | | | | | |

వచ్చిన సమాచారం ప్రకారం జిల్లాలవారీగా ఎంతమంది అవచ్చో పెద్ద గ్రూపులో తెలుపమనండి

ప్రస్తుతం వున్న మానవవనరులను నియమించడానికి ముందు వారు ఎటువంటి పనులు చేయవలసి వుంటుంది అని విశ్లేషించి, ఒక్కొక్కరికి అనగా ఒక హోదాకు జాబ్ డిస్క్రిప్షన్ క్రింద గుర్తించిన అంశాల ఆధారంగా తయారుచేయమనండి. దీనికి అభ్యాసకులను చిన్న గ్రూపులుగా ఏర్పాటు చేయాలి.

**అంశాలు :**

1. హోదా

2. పాత్ర, బాధ్యతలు

3. వారు ఏ ఉద్దేశ్యాలు నెరవేర్చడానికి నియమించబడ్డారు? వారినుండి లభించిన ఫలితం ఏమిటి?

4. ఎటువంటి అర్హతలు కావాలి?

5. ఎంత జీతభత్యాలను వుండవచ్చు?

6. ఎవరు ఎవరికి రిపోర్ట్ చేస్తారు?

చిన్న చర్చలో వచ్చిన సారాంశాన్ని పెద్ద గ్రూపుతో పంచుకోమనండి.

**స్టెప్ – 4 :**

పై సెషన్‌లో వచ్చిన సారాంశాన్ని ఆధారంగా చేసుకొని మానవ వనరుల నియామక ప్రణాళికన తయారుచేయమని కోరాలి. ప్రణాళిక తయారీకి క్రింది పట్టిక ఆధారంగా చేయమనండి.

| Designation<br>హోదా | How many<br>ఎంతమంది | Time line<br>ఎప్పటికి | How<br>ఎలా? |
|---|---|---|---|
| | | | |

**స్టెప్ – 5 :**

అభ్యాసకుల చేత ప్రస్తుతం ఎల్ఆర్‌సిలకు మానవ వనరులపరంగా వున్న బలాలను చర్చ ద్వారా రాబట్టండి. వచ్చిన అంశాలను బోర్డుపై వ్రాయాలి. అనంతరం విజన్, మిషన్ దృష్టిలో వుంచుకొని మానవ వనరులపరంగా మెరుగుపరుచుకోవలసిన అంశాలపై చర్చ జరపండి. వచ్చిన సమాధానాలను బోర్డుపై వ్రాయమనండి. అనంతరం మానవవనరుల సామర్థ్యం పైనే సంస్థ పైనే అభివృద్ధి ఆధారపడి వుంటుంది కాబట్టి, సామర్థ్య పెంపుదల యొక్క ప్రణాళికను క్రింద పొందుపరచిన పట్టిక ద్వారా చిన్న మార్పుతో చర్చించి తయారుచేయమనండి.

| Topic<br>అంశం | Bench Mark<br>ఆశించే ఫలితం<br>సాధించుకోవాలనుకున్న పరిధి | Participants<br>ఎవరు? | Method<br>పద్ధతి | Proridus<br>సేవను ఇచ్చు పేరు |
|---|---|---|---|---|
| | | | | |

**స్టెప్ – 6 :**

అభ్యాసకులచే ఇప్పటివరకు ఛాప్టర్‌లో చేసిన ఎక్సర్‌సైజెస్ సారాంశాన్ని క్రోడీకరించాలి.

- ప్రస్తుత పరిస్థితి
- మానవ వనరుల అంచనా
- పాత్రలు, బాధ్యతలు
- నియామకం / వినియోగం
- శిక్షణా ప్రణాళిక

అభ్యాసకులను పై అంశాలన్నీ కార్యరూపం దాల్చడానికి దోహదపడే అంశం ఏమిటి అని అడగండి. వారు ఇచ్చే జవాబులను బోర్డుపై వ్రాయండి. కార్యరూపం దాల్చడానికి ముఖ్యంగా దోహదపడే అంశం నిధులు అని చెప్పి, నిధుల అంచనా క్రింది పట్టిక ద్వారా చిన్న గ్రూపులో తయారుచేయమనండి.

| Staff<br>ఎవరు? | Time on Project<br>ఎంత సమయం కేటాయిస్తారు | | Year 1 | | | Year 2 |
|---|---|---|---|---|---|---|
| | | Salary | Other TA, DA, PF | CB | Total | |
| | | | | | | |

సంవత్సరాలవారీగా మానవవనరులపై ఎంత నిధులు అవసరమో పెద్ద గ్రూపుతో తెలుపమనండి. ఇలా తెలుపడం ద్వారా ప్రతి సంవత్సరం ఏవిధమైన ప్రణాళికలతో ముందుకు పోవాలని అనుకుంటారు అనే విషయం తెలుస్తుంది. అటువంటి విధానాలు సంస్థను ఎలా పటిష్టం చేయాలని అనుకుంటున్నారో విదితమవుతుంది.

**స్టెప్ – 7 :**

ఈ సెషన్‌లో వచ్చిన అవుట్‌పుట్‌ని క్రోడీకరించి సెషన్‌ను ముగించాలి.

# సెషన్ : 7 జీవనోపాధుల వనరుల కేంద్రాల ఆర్థిక వనరుల సమకూర్పు, నిర్వహణ

**ఉద్దేశ్యము :** **1)** సేవతో కూడిన వ్యాపార ప్రణాళికలో భాగంగా బడ్జెట్ తయారుచేయడంపై అవగాహన కలగజేయడం

2) ఎల్ఆర్‌సి యొక్క మాసపు మరియు వార్షిక నిర్వహణ వ్యయమును అంచనా వేయుట

**సమయం :** గం॥ 4.30 ని॥లు

| క్రమ సంఖ్య | విషయము | ఉపవిషయము | పద్ధతి | వస్తువులు/ పరికరాలు | సమయం |
|---|---|---|---|---|---|
| | **నిర్వహణవ్యయం అంచనా** | ◆ సాధారణఖర్చుల అంచనా<br>◆ కార్యక్రమాల అమలుకు అయ్యే వ్యయం అంచనా<br>◆ ప్రతి కార్యక్రమ నిర్వహణలకు వ్యయం అంచనా | | | |
| | **అంచనాలపై విశ్లేషణ** | ◆ వనరుల అవసరాలపై విశ్లేషణ<br>◆ సూక్ష్మదశలో ప్రతి కార్యక్రమంపై అయ్యే వ్యయం, వసూలు చేయవలసిన / అయ్యే ఖర్చుల వివరాలపై విశ్లేషణ | | | |
| | **భవిష్యత్‌ప్రణాళిక అత్యవసర ప్రాధాన్యము (రిస్క్ కవరేజి)** | ◆ అభివృద్ధి కోసం ఖర్చులు<br>◆ అనుకోని ఖర్చులు<br>◆ భవిష్యత్ ఆలోచనతో సంస్థాపర సంసిద్ధతకు అయ్యే ఖర్చులు | | | |

**ఫెసిలిటేటర్స్‌కు టిప్స్ :** ఈ సెషన్ ముందుకు తీసుకుపోవడానికి శిక్షితునికి ఎల్ఆర్‌సి ఆర్థికలావాదేవీల గురించి పూర్తిగా తెలిసి వుండాలి. ఫెసిలిటేటర్ బడ్జెట్ తయారీవిధానంపై అభ్యాసకుల అనుభవాన్ని తెలుసుకోవాలి. బడ్జెట్ తయారీలో ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలను గుర్తించాలి.

**స్టెప్ 1 :** నిర్వహణ వ్యయంను అంచనా వేయడం

| క్రమ సంఖ్య | కార్యక్రమం | నెలకు అయ్యే ఖర్చు (రూ.లో) | సంవత్సరానికి అయ్యే వ్యయం/ఖర్చు(రూ.లో) |
|---|---|---|---|
| 1. | కరెంటు | | |
| 2. | టెలిఫోన్, ఫాక్స్ | | |
| 3. | బిల్డింగ్ రెంట్ | | |
| 4. | సిబ్బంది జీతభత్యాలు | | |
| 5. | ఇతర ఖర్చులు | | |
| 6. | కార్యక్రమాలకు అయ్యే ఖర్చు (అంచనా) | | |
| | మొత్తం వ్యయం రూ. | | |

**గమనిక :** ఇంటరాక్టివ్ లెక్చర్ పద్ధతిలో ఫెసిలిటేటర్, ఎల్ఆర్సి నిర్వహణ వ్యయం గురించి పై తెలిపిన పట్టిక ద్వారా తెలుసుకొని డాక్యుమెంటరీ చేయాలి.

**స్టెప్ 2 :** కార్యక్రమాలు అమలుకు అయ్యే వ్యయం అంచనాలు

ఎల్ఆర్సి సంవత్సర వ్యయం అధిగమించి దాని భవిష్యత్ విజన్ కనుగుణంగా వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు గుర్తించాలి.

(1) సేవారుసుము

(2) సిబిఓ గ్రేడింగు చేయడం

(3) బ్యాంకు లింకేజి

(4) బయోడీజిల్

(5) వృత్తి విద్యా నైపుణ్య కార్యక్రమాలు

(6) భీమా సౌకర్యాలు

(7) డిమాండ్ ఆధారిత ఇతర కార్యక్రమాలు

**స్టెప్ 3 ః** సబ్ యాక్టివిటీ వైజ్ ప్లాన్

పై కార్యక్రమాలు అమలుచేయుటకు అయ్యే ఖర్చును కూడా గుర్తించాలి. మరియు భవిష్యత్తులో ఖర్చుల తారతమ్యత (రిస్క్ కవరేజ్) ను గుర్తించాలి. మరియు ప్రతి కార్యక్రమంపై మైక్రోప్లాన్ తయారుచేయాలి.

ఉదా : టైలరింగ్ ట్రైనింగ్, కంప్యూటర్ ట్రైనింగ్ మొ॥వి.

**స్టెప్ 4 ః** ఎనాలసిస్ ఆఫ్ రిసోర్సెస్

కార్యక్రమాల అమలు చేయడానికి అందుబాటులోఉన్న వనరులను (ఆర్థిక, మానవ, సాంకేతిక, భౌతిక వనరులు మొ॥వి) అన్నింటిని లిస్టు చేయాలి.

**స్టెప్ 5 ః** మైక్రో ప్లాన్ ఫర్ ఇన్‌కం అండ్ ఎక్స్‌పెండిచర్

సంస్థ పై తెలిపిన కార్యక్రమాలను చేపట్టడానికి అయ్యే ఖర్చులను, వ్యయాలను గ్రహించాలి.

| క్ర.స. | చేపట్టబోయే కార్యక్రమం పేరు | ఖర్చు రూ. | వసూలు చేయవలసిన మొత్తం (రూ.లలో) | మిగులు రూ. |
|---|---|---|---|---|
| | | | | |

**స్టెప్ 6 ః** రిస్క్ కవరేజ్

చేపట్టబోయే కార్యక్రమాలలో భవిష్యత్తు విపత్కర పరిణామాలను ముందుగానే ఊహించాలి.

**ఏక్షన్ ప్లాన్ :**

1. ఎల్ఆర్‌సి భవిష్యనిధిని అభివృద్ధి చేసుకొనుట
2. అనుకోని ఖర్చులు ఏవేవి? వాటిని ఎట్లా అధిగమించాలి?
3. ఎల్ఆర్‌సి భవిష్యత్తులో కావల్సినటువంటి అధునాతన పరికరాలను అంచనా వేసి సమకూర్చుకొను విధానం, ఎసెట్స్‌ను గుర్తించాలి.
4. భవిష్యత్తులో వచ్చు డిమాండుకు అనుగుణంగా కార్యక్రమాల ప్రణాళికను తయారుచేసుకోవాలి.

# సెషన్ : 8 జీవనోపాధి కేంద్రాల అంతర్గత విశ్లేషణ మరియు వ్యూహరచన

**ఉద్దేశ్యము :**

అభ్యాసకులకు వ్యూహరచనలో వాడే వివిధ ఉపకరణములను పరిచయం చేయుట మరియు తద్వారా జీవనోపాధుల వనరుల కేంద్రాలకు ఆయా పరికరములని వర్తింపచేయడానికి తీసుకోవలసిన చర్యలు.

**ఆశించదగ్గ ఫలితము :**

ఈ సెషన్ పూర్తి అయ్యే సమయానికి

1. అభ్యాసకులు వ్యూహం యొక్క పరికరాలు ఉపయోగించుట గురించి క్లుప్తంగా తెలుసుకొనుట
2. అభ్యాసకులు (ఎల్ఆర్సిలు) వారంతట వారే ఈ వ్యూహాన్ని ఉపయోగించుటలో సామర్థ్యం కలిగి వుంటారు.

| క్రమ సంఖ్య | విషయము | ఉపవిషయము | పద్ధతి | వస్తువులు/ పరికరాలు | సమయం |
|---|---|---|---|---|---|
| | | వ్యూహం యొక్క పరిచయము | ప్రెజెంటేషన్ | పిపిటి, కంప్యూటర్ | 0:45 ని॥ |
| | | వ్యూహరచనలోని మెట్లు/ఘట్టాలు వాటి | సంభాషణా పద్ధతి | చార్టులు, | 3:00 గం. |
| | | SWOT అర్ధం చేసుకొనుట (సామర్థ్యం/బలం బలహీనత, అవకాశాలు, అవరోధాలు) | గ్రూ.చ. | | |
| | | వ్యూహం భోదించే మాత్రికలు | | | 0:30 ని॥ |
| | | మార్కెట్ విశ్లేషణ | | | 0:45 ని॥ |
| | | వివిధ ప్రత్యామ్నాయాలను అమలు పరుచుట | | | 0:45 ని॥ |
| | వ్యూహరచన చేయుట విశ్లేషణ | వ్యూహరచన నిర్మాణం | | | 0:45 ని॥ |

- వ్యూహం అంటే ఏమిటి? (అనుసరించవలసిన క్రమపద్ధతులు)
- వ్యూహం స్వరూపం ఎలా ఉండాలి?
- వ్యూహ రచనలో తీసుకోవలసిన వివిధ అంశాలు – గమనిక
- వ్యూహ రచన చేయబోయే కార్యక్రమాలకు ఎలా ఉపయోగపడుతుంది?

- వ్యూహ రచన వల్ల ప్రతికూల విషయాలను సానుకూలం చేసుకోవడంలో ఎలాంటి ప్రణాళిక పద్ధతులు పాటించే అవకాశం ఉంటుంది?
- వ్యూహ రచనల ద్వారా బహిర్గత, అంతర్గత విషయాలపై ఆలోచన, పూర్తి అవగాహన, విశ్లేషణా విధానాలు, అనుకున్న గమ్యం చేరడానికి అనుకూలతను ఏర్పరచుకోవడం.

**వ్యూహరచన పరిచయము గురించి తరగతి సెషన్ :**

విషయాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయబడుతుంది.

మహాభారతయుద్ధంలో శ్రీకృష్ణుని వ్యూహాలు, శకుని వ్యూహాలు, అభిమన్యుడి వ్యూహాలు – పద్మవ్యూహం మొ॥వి ఉదాహరణలుగా చెప్పవచ్చు.

**ఉమ్మడి/గ్రూప్ చర్చలు :**

అభ్యర్థులందరిని గ్రూపులుగా విభజించి ప్రతి గ్రూప్‌లో 5గురు అభ్యర్థులు ఉండేటట్లు చూసుకొనుట. ఒక్కొక్క గ్రూప్‌కి 45 నిమిషాలను కేటాయించి వారియొక్క ఆలోచనతో బలాలను, బలహీనతలను, అవకాశాలను/ మరియు అవరోధాలు గురించి ఉమ్మడిగా చర్చించుకొనవలెను. గ్రూప్ అర్థం చేసుకొన్నదాన్ని ఛార్ట్ మీద స్కెచ్‌పెన్‌తో వ్రాయవలెను.

ఛార్ట్‌పైన వ్రాసిన తర్వాత గ్రూప్‌లో చర్చించిన అంశాలను క్లుప్తంగా 5 నిమిషాలలో వాటి బలాలను, బలహీనతలను అవకాశాలు మరియు అవరోధాలను ప్రజెంట్ చేయవలెను. ఉదాహరణకు 5 గ్రూప్‌లు ఉన్నాయని అనుకుందాం. 25 ని॥లు ప్రెజెంటేషన్‌కి సరిపోతుంది.

వ్యూహం బోధించే మాత్రికలు గురించి పరిచయం. ఉదా : మొదట గ్రూప్ చేసినవి మార్చుట (కలుపుట) దీనికి మరొక 20 ని॥లు సమయం పడుతుంది.

ఇప్పుడు SWOT రూపొందించబడింది. ఇప్పుడు ప్రతి గ్రూపు 1/2 గంట సేపు కేంద్రీకరించి బలాలను మరియు బలహీనతలను వాటితోపాటు అవకాశాలను మరియు అవరోధాలు మ్యాప్ చేయాలి.

పై చర్చించిన అన్ని గ్రూప్‌లు స్పందనలను కలిపి మరొక 20 ని॥లు వ్యూహంయొక్క అంతర్గత మరియు బహిర్గత అంశాలను చివరగా ఎల్.ఆర్.సి. (జీవనోపాధుల వనరుల కేంద్రం) కొరకు జతపరచుట.

**విధానము :**

వ్యూహరచన యొక్క పరిచయము పై PPT జత పరచడం జరిగింది.

**SWOT ని అర్థం చేసుకొనుట :**

**బహిర్గత విశ్లేషణ :**

బహిర్గత ప్రపంచంలోని అవకాశాలను మరియు లోపాలను / భయాలను గుర్తించి వాటిని సంస్థ యొక్క లక్ష్యాలను సాధించడానికి ఉపయోగించుట.

**అవకాశాలు :**

బహిర్గత నిజాలను (లేక) అభివృద్ధిలోని ఉపయోగాలను సంస్థ యొక్క లక్ష్యం పూర్తిచేయడానికి తోడ్పడాలి. ఉదా :

- సేవలో లోపాలు (కొన్ని ప్రాంతాలలో అందకపోవడం, అవసరమైనమేరకు సరియైన రీతిలో అందకపోవడం) సరిదిద్దడం
- ఇతర స్వచ్ఛందసంస్థలలో బలహీనతలు (తక్కువ నాణ్యత మరియు ఎక్కువ ధర) లోపాలు; బలాలుగానూ, అవకాశాలుగాను రూపొందించడం
- టెక్నాలజీని సరైన పద్ధతిలో పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడం
- సరైన పద్ధతిలో సహకరించడానికి కావల్సిన నైపుణ్యం, నాణ్యత, అవసరాన్ని తీర్చేవిధంగా తెలియజేయడం.

**లోపాలు – భయాలు :**

బహిర్గత నిజాలను (లేక) అభివృద్ధి అంశాలను సంస్థ పనితీరుపై నెగటివ్ ప్రభావం పడుట. ఉదా :

- ఒకేరకమైన సేవలను వివిధ ఎన్.జి.ఓ.లు అందించుట
- వ్యూహం, కార్యక్రమాలు మొదలగునవి మార్చుట
- డొనారు పాలసీలో మార్పులు చేయుట
- వనరుల అందుబాటులో మార్పులు

అవకాశాలను మరియు లోపాలను / భయాలను గుర్తించి వాటిని వివిధ అంశాలుగా విభజించి వాటిలోని ఐదు అవకాశాలను మరియు ఐదు లోపాలను / భయాలను ఎంచుకొనుట.

**అంతర్గత విశ్లేషణ :** సంస్థ యొక్క విజన్, మిషన్, విలువలను అభివృద్ధి పరచిన తరువాత అంతర్గత విశ్లేషణ ద్వారా, పైన పేర్కొన్న విజన్, మిషన్, విలువలను దృష్టిలో ఉంచుకొని సంస్థ యొక్క బలాలను, బలహీనతలను గుర్తించుట.

**బలాలు :** సంస్థ యొక్క లక్ష్యములను, సాధించుటకు తోడ్పడే అంతర్గత లక్షణములు (ఉదా: మేనేజ్‌మెంట్, స్టాఫ్ సామర్థ్యం, వనరులు మొ॥వి)

**బలహీనతలు :** సంస్థ యొక్క మనుగడకు నెగటివ్‌గా తోడ్పడే అంతర్గత లక్షణములు.

- అవకాశాలను అందుకోవడంలో సమస్యలు ఎదురవడం, వాటిని ఎదుర్కొనే, సానుకూలం చేసుకునే ప్రయత్నాలు చేయడం
- బలాలు, బలహీనతలను వివిధ గ్రూపులుగా విభజించుట

- బలాలు, బలహీనతలను గుర్తించి ముఖ్యమైనవి ఎంచుకొనుట
- బలాలు, బలహీనతలను వ్యూహ నిర్మాణానికి ఎంపిక చేసుకొనుట

**వ్యూహాన్ని బోధించే సూచికలు :**

ప్రాంతీయ అభివృద్ధి ప్రాజెక్టు కొరకు వ్యూహాన్ని భోదించే మాత్రికలు, వ్యూహరచనా పద్ధతుల ఉదాహరణములు.

| | |
|---|---|
| 1. స్వయం ఉపాధిపై పెరిగే ఇంట్రెస్ట్ | 1. ఇతర ప్రోగ్రాములతో ఓవర్‌లాప్/డూప్లికేట్ అగుట |
| 2. సాంకేతికసంస్థల డిమాండ్ ఎస్ఎంఇ యొక్క సేవలు | 2. ప్రాజెక్టు యొక్క లక్ష్యాన్ని ప్రభుత్వం ఇంకా నిర్ధారించలేదు / నిర్ణయించలేదు. |
| 3. ఎస్ఎంఇ ప్రోత్సహించే సంస్థలయొక్క పెరుగుదల | 3. ప్రభుత్వం చేపట్టిన పనులు సరైనవి కాకపోవడం, దానిపై ప్రజలకు సరియైన అవగాహన లేకపోవడం |
| 4. ప్రభుత్వంతో సత్సంబంధాలేర్పరచుకొనుట | 4. ఇతర సంస్థలతో పోటీ పెరుగుట |
| 5. ప్రభుత్వం యొక్క నెట్‌వర్క్ పెరగడం | 5. మార్కెట్‌లో ఆకర్షణీయమైన స్టాఫ్ అవలంబన |

సౌలభ్యం

| | | |
|---|---|---|
| + | S | సామర్ధ్యం / బలం |
| – | W | బలహీనతలు |

| | | |
|---|---|---|
| + | O | అవకాశం |
| - | T | అవరోధాలు |

| SWOT మాత్రిక | అవకాశాలు | అవరోధాలు | స్కోర్ |
|---|---|---|---|
| **బలాలు**<br>మంచి శిక్షణా తరగతులు కలిగి ఉండటం<br>సరైన ప్రొఫెషనల్స్ దొరుకుట,<br>ఎప్పటికప్పుడు జ్ఞానాన్ని, అవగాహనను పెంపొందించుకోవడం<br>టీంల ద్వారా పని చేపట్టడం<br>మార్చుకోదగ్గ పద్ధతులు అవలంబించడం<br>సరిపడ పనిముట్లు / సామాగ్రి ఉండటం<br>**బలహీనతలు :**<br>ముందుచూపు లేకపోవడం<br>సరైన పని బాధ్యత ఇవ్వకపోవడం / తీసుకోకపోవడం<br>సిబ్బందిలో ఉత్సాహం లోపించడం<br>నిర్ణయాధికారం సరిగా లేకపోవడం | | | |
| స్కోరు | | | |

**1. బహిర్గత వ్యూహాలు :**

| **S సామర్థ్య బలాలు :** | **W బలహీనతలు :** |
|---|---|
| 1. నిపుణుల ద్వారా శిక్షణలు ఇవ్వడం<br>2. దీర్ఘకాలిక విజన్‌ని కలిగి ఉండడం<br>3. ప్రణాళిక ప్రకారం అందరూ కలిసి పని చేయడం<br>4. ప్రభుత్వ విధానాలను సలహాల రూపంలో సంప్రదింపులు చేయడం స్వయం ఉపాధికత కలిగించడం | 1. సిబ్బందిలోని నిరుత్సాహం, నిరాసక్తత<br>2. ప్రభుత్వం సరియైన పథకాలను గుర్తించలేకపోవడం, ప్రోత్సహించకపోవడం<br>3. యువత నిరాసక్తతలో, వృధాగా కాలం గడపడం, ఉత్సాహం లేకపోవడం |
| **O అవకాశాలు :** | **T అవరోధాలు :** |
| 1. స్వయం ఉపాధిపై పెరిగే ఆసక్తిని గుర్తించడం, కలిగించడం<br>2. యువతను బృందాలుగా ఏర్పరచడం | 1. యువత సరియైనదానిలో నడవకపోవడం, వారి శక్తియుక్తులు వృధా అయిపోవడం<br>2. తరిగిపోతున్న ఔత్సాహిక పోటీతత్వం |

**2. అంతర్గత వ్యూహాలు :**

| | |
|---|---|
| **S** 1. నైపుణ్యత కలిగిన సిబ్బందితోఉత్తమ సేవలు అందించడం<br>2. వివిధ సేవల కార్యక్రమరూపకల్పనలో అవసరమైన మెటీరియల్స్, అవసరమైనచోట నైపుణ్యత కలిగిన వారినుండి సహకారం తీసుకొనుట<br>3. సేవల కొరకు డిమాండు పెరగడం, సుస్థిరత దిశగా పయనించడం | **W** 1. సిబ్బందిలోని నిరుత్సాహం, నిరాసక్తత<br>2. ప్రభుత్వం సరియైన పథకాలను గుర్తించలేకపోవడం, ప్రోత్సహించకపోవడం<br>3. యువత నిరాసక్తతలో, వృధాగా కాలం గడపడం, ఉత్సాహం లేకపోవడం |
| **O** 1. దీర్ఘకాలిక విజన్ ద్వారా, ఉత్ప్రేరకాలు, ఉత్సాహభరిత వాతావరణం ఉంచడం ద్వారా సిబ్బంది నైపుణ్యతలను పెంపొందించడం<br>2. సరియైన సిబ్బందిని ఎన్నుకోవడం, వారి విధివిధానాల నిర్ణయం ద్వారా సంస్థ కార్యక్రమాలను పద్ధతిలో నడపడం. | **T** 1. సిబ్బందిలో నైపుణ్యతలు, ఆలోచనలు, సమర్థత లేకపోవడం<br>2. సరియైన సేవలు అందించకపోవడం ద్వారా మీ / సంస్థ యొక్క ఉనికిని కోల్పోవడం |

**వ్యూహాత్మక బోధనా మాత్రికల పట్టిక**

| **వ్యూహాత్మక బోధన** | **అవకాశాలు** | **అవరోధాలు** | |
|---|---|---|---|
| బలాలు | | | మొత్తం |
| | | | |
| బలహీనతలు | | | |

అవకాశాలను అందుకోవడానికి, అవరోధాలను ఎదుర్కొనడానికి, బలాలను ఉపయోగించి బలహీనతలను తగ్గించుకోవలెను.

**గట్టం – టార్గెట్ మార్కెట్ :**

- ఎటువంటి కస్టమర్‌ను కేంద్రీకరిస్తున్నాము.
- సంస్థ దాని స్థానాన్ని కేంద్రీకరించిన మార్కెట్‌లో ఎలా పొందుపరచుకోవలెను.
- ఎలాంటి వ్యాపారం చేపట్టాలి.
- కస్టమర్ విశ్లేషణ కొరకు ఎటువంటి అనువైన వ్యూహాత్మక ప్రత్యామ్నాయాలను అందించాలి.
- ఏ ప్రత్యామ్నాయాలు కంపెనీ యొక్క బహిర్గత అవకాశాలకు, అవరోధాలకు సరిగ్గా సూచించవచ్చు.

**బలాలు, బలహీనతలు, అవకాశాలు, అవరోధాలను జతపరచడం :**

బలాలు, బలహీనతలు, అవకాశాలు, అవరోధాలను గుర్తించడంతో సరిపోదు. జాయింట్ పాటర్న్‌ని దృష్టిలో వుంచుకొని వ్యూహాత్మకంగా ఎంపికలు చేయవలెను. వ్యూహాత్మక బోధన ద్వారా, బబ – అఅ లను జతపరిచి అనేక ప్రత్నామ్నాయ వ్యూహాలను ఎంచుకునేవిధంగా అందుబాటులో ఉంచవలెను. 4 వ్యూహాలుగా విభజించవచ్చును.

**బహిర్గత వ్యూహాలు :**

- బలాలను ఉపయోగించి, అవకాశాలను చేజిక్కించుకొని, అవరోధాలను తగ్గించుకోవడం.

**అంతర్గత వ్యూహాలు :**

- బలాలను ఉపయోగించి, అవకాశాలను చేజిక్కించుకొని, అవరోధాలను తగ్గించుకోవడం.
- బలహీనతలను తొలగించడం ద్వారా అవకాశాలను చేజిక్కించుకొని, అవరోధాలను తగ్గించుకోవడం.

క్రింది పట్టిక ద్వారా కూడా ఈ జతపరచడాన్ని సూచించవచ్చును

బ బ అ అ లను జతపపరచడం

**అవకాశాలు :**

బలాలు : బలాలను ఉపయోగించి అవకాశాలను చేజిక్కించుకోవడం

బలహీనతలు : బలహీనతలను తొలగించి అవకాశం చేజిక్కించుకోవాలి.

**అవరోధాలు :**

బ ఉ అవరోధాలను తొలగించడం (మరియు) తప్పించడం

బ తో అవరోధాలను తప్పించడం

## మార్కెట్ విశ్లేషణ డిమాండ్ అనాలిసిస్ / సప్లయ్ అనాలసిస్

**ఉద్దేశ్యం :**

అభ్యాసకులకు జీవనోపాధి వనరుల కేంద్రముల యొక్క సేవల డిమాండ్ మరియు సప్లయ్‌లను కనుగొనుటకు ఉపయోగపడే ఉపకరణములను బోధించుట

**పద్ధతి :**

అభ్యాసకులకు డిమాండ్ మరియు సప్లయ్‌ను బేరీజు వేయుటకు కావలసిన పట్టికను ఈక్రింది విధంగా తెలియపరచండి.

**డిమాండ్‌పై విశ్లేషణ :**

1. డిమాండ్ యొక్క పరిచయంపై విశ్లేషణ
2. సప్లయ్ యొక్క పరిచయంపై విశ్లేషణ
3. అభ్యాసకులను 5గురి చొప్పున గ్రూపులుగా విభజించండి.
4. ప్రతి గ్రూపునకు జీవనోపాధి కేంద్రముల యొక్క సేవలను గ్రహింపగలుగు సంస్థలను లిస్ట్ చేయమనవలెను.
5. ఆయా సంస్థలు – జీవనోపాధి కేంద్రం నుంచి ఎటువంటి సేవలను గ్రహించగలవు – ఈ అంశంపై గ్రూపులోని సభ్యులు వారి మధ్య చర్చించుకొనవలెను.
6. అలా లిస్ట్ చేయబడిన సేవలు ఆయా సంస్థలలో ఏ మోతాదులో అవసరమవునో ఊహించి వ్రాయవలెను.
7. అలా సమీకరించిన డిమాండ్ ప్రక్కగా ఏఏ సంస్థలు ఆ డిమాండును తీరుస్తున్నాయో పేర్కొనవలెను.

**సప్లయ్ విశ్లేషణ :**

1. డిమాండ్ పట్టిక ఆధారంగా కనుగొనిన సేవల వివరములను సరైన క్రమంలో వ్రాయవలెను.
2. అలా క్రమంలో వ్రాసిన ఆయా సేవల ప్రక్కన డిమాండుని, ప్రస్తుతం ఆ డిమాండును తీర్చు సప్లయ్ ఎంత ఉన్నది అంటే ఏఏ సంస్థలు నిర్వర్తిన్నాయి? అని గ్రూపులవారీగా అభ్యాసకులు చర్చలు జరిపి నింపవలెను.
3. అలా ప్రతి సేవకు డిమాండు మరియు సప్లయ్‌లను సమీకరించిన తరువాత జీవనోపాధి కేంద్రము యొక్క శక్తిసామర్థ్యములను బేరీజు వేసుకుని, ఆ డిమాండును పూరించుటకు కావలసిన వనరులను సమకూర్చుకొనుటకు ఏ మార్గాలను, పద్ధతులను చేపట్టాలో వివరించవలసి ఉంటుంది.

# లాజికల్ ఫ్రేమ్ వర్క్ తో బిడిపి

**ఉద్దేశ్యము :** అభ్యాసకులు ఈ సెషన్ ముగిసేటప్పటికి లాజికల్ ఫ్రేమ్ వర్క్‌లో బి.డి.పి.ని తయారుచేస్తారు.

| విషయం | ఉప విషయం | పద్ధతి | సమయం |
|---|---|---|---|
| లాజిలక్ ఫ్రేమ్‌వర్క్ ఉపయోగించి బి.డి.పి. తయారీ | 1. ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్స్‌ను సమీక్షించుట<br>2. లాజిలక్ ఫ్రేమ్‌వర్క్ యొక్క పరిచయం<br>3. లాజికల్ ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించి ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్స్‌ను బి.డి.పి.కు మార్పుచేయుట | బ్రెయిన్‌స్టార్మింగ్<br><br>ఐ.ఎల్.ఎం. ఎక్సర్‌సైజ్ | |

**స్టెప్ 1 :** ఫెసిలిటేటర్ ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్స్‌ను అభ్యాసకులతో మననం చేయించాలి.

- బహిర్గత పరిస్థితుల విశ్లేషణ
- విజన్, మిషన్ ఏర్పాటు
- విలువలు గుర్తించుట
- అంతర్గత పరిస్థితుల విశ్లేషణ
- భాగస్వాముల విశ్లేషణ
- ఆర్థిక అంచనాలు
- బలాలు, బలహీనతలు, అవకాశాలు, అవరోధాల విశ్లేషణ
- వ్యూహాలను రూపొందించుట, ఉద్దేశ్యాలను నిర్ణయించుట
- మార్కెట్ విశ్లేషణ

**స్టెప్ 2 :**

పై అంశాలన్నీ సమీక్షించిన తరువాత అభ్యాసకులను ఈక్రింది కీలక ప్రశ్నలను ఉపయోగించుటద్వారా బి.డి.పి.లోకి రావలసిన అంశాలు వచ్చాయో లేదో ఫెసిలిటేటర్ తెలియచేయాలి.

1. ఎల్.ఆర్.సి.ల విజన్, మిషన్ ఉన్నాయా?
2. విజన్, మిషన్ సాధించుటకు వ్యూహాలు ఉన్నాయా?

3. వ్యూహాలు అమలుపరుచుట ద్వారా ఏ ఉద్దేశ్యాలు నెరవేరుస్తారు?

4. ఉద్దేశ్యాలు నెరవేర్చుటకు తగిన కార్యక్రమాల గుర్తింపు జరిగిందా?

5. కార్యక్రమాలు అమలుపరుచుటకు కావలసిన వనరులు సమకూర్చుకోవడంలో అవసరమైన ప్రణాళికలు కార్యరూపం దాల్చాయా?

పై ప్రశ్నలన్నింటికీ అభ్యాసకులు సమాధానాలు రాబట్టిన తరువాత వీటిని సమగ్రంగా ఒక దగ్గర క్రోడీకరించుటకు ఉన్న సాధనాలు గూర్చి ఆలోచింపచేయాలి. ఈ దశలో లాజికల్ ఫ్రేమ్‌వర్క్ గురించి ఈక్రింది పటం ఉపయోగించుట ద్వారా వివరించాలి.




**స్టెప్ 3 :** ఈ అంశాలు వివరించిన తరువాత ఈక్రింది టేబుల్‌లో ఇప్పటివరకు వచ్చిన ఫలితాలను కూర్చమని మళ్ళీ అదే బృందాలలోకి అభ్యాసకులను విభజించాలి.

**స్టెప్ 4 :** ఈ అంశాలు వివరించిన తరువాత ఈ క్రింది టేబుల్‌లో ఇప్పటివరకు వచ్చిన ఫలితాలను కూర్చమని మళ్ళీ అదే బృందాలలోకి అభ్యాసకులను విభజించాలి.

| | ఇండికేటర్స్ | ఫలితాలను చెక్‌చేసే విధానాలు మీన్స్ ఆఫ్ వెరిఫికేషన్ | నిశ్చితఅభిప్రాయం/ముప్పు Assumption of Risk |
|---|---|---|---|
| విజన్ | | | |
| మిషన్ | | | |
| సాధించే/నెరవేర్చే ఉద్దేశ్యాలు | | | |
| కార్యక్రమాలు | | | |

**ఫెసిలిటేటర్‌కు సూచనలు :**

1. ఈ సెషన్‌కు ముందు లాజికల్ ఫ్రేమ్ వర్క్ తయారీలో అనుభవం వున్న అభ్యాసకులను ముందుగా గుర్తించి వారు అన్ని గ్రూపులలో ఉండేటట్లు జాగ్రత్త వహించాలి.

2. ఫెసిలిటేటర్ బృందం ఈ దశలో ప్రతి గ్రూపుకు విస్తృత సహకారం అందించాలి. గ్రూపు ఎటువంటి సమాచారం ఏ దశలో ఉపయోగించాలో వివరించాలి.

3. అవసరమైనపుడు ఉపయోగించడానికి వీలుగా దీనితో జతపరచబడిన ప్రెజెంటేషన్‌ను ఉపయోగించాలి.

4. మోడల్ లాగ్ ఫ్రేమ్ వివిధ సంస్థలు తయారుచేసినవి గ్రూపులకు పరిశీలించడానికి వీలుగా అందుబాటులో ఉంచాలి.

   ఉదా : ఏ.పి.మాస్, ఏ.పి.ఆర్.ఎల్.పి., బేసిక్స్ మొ॥వి.

# ముందుమాట

ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కొత్త అవకాశాలు మరియు సవాళ్ళు సృష్టించబడ్డాయి. అవకాశాలను త్వరితగతిన అందిపుచ్చుకొని ఆర్థిక సంస్కరణల ద్వారా అనుభవం అవుతున్న సవాళ్ళను ఎదుర్కొనడంలో ప్రజలలో అవగాహన, సామర్థ్య పెంపుదల అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకొన్నాయి. దీనిని గుర్తించి గ్రామీణాభివృద్ధి శాఖ మరియు ఎ.యం.ఆర్. అపార్డు సంయుక్తంగా వారి కన్సార్షియంలో భాగస్వామ్యులైన స్వచ్ఛంద సంస్థలతో కలిసి జీవనోపాధుల వనరుల కేంద్రాల సుస్థిరతను సాధించటానికై జరిపిన చర్చల ఫలితమే ఈ “జీవనోపాధుల వనరుల కేంద్ర సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక శిక్షణా మాడ్యూల్”.

ఈ మాడ్యూల్ జీవనోపాధుల వనరుల కేంద్రాలను ప్రొఫెషనల్‌గా తీర్చిదిద్దడంలో లక్ష్యాలను చేరుకోవడంలో సహకరిస్తుంది. జీవనోపాధుల వనరుల కేంద్రాలలో సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళికను తయారు చేసుకొని, మార్కెట్ పరిస్థితులను విశ్లేషించి, సంస్థ ఎదుగుదలకై ప్రణాళికలను తయారు చేసుకోవడంలో ఈ మాడ్యూల్ దోహదపడుతుంది. ప్రతి ఎల్.ఆర్.సి. దార్శనికతను కలిగి విలువలను పాటిస్తూ, మానవ వనరులను సక్రమంగా వినియోగించుకొంటూ, ఆర్థిక వనరులను సమకూర్చుకొని నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తుందని ఆశిస్తున్నాం. అంతర్గత పరిస్థితుల విశ్లేషణ మరియు వ్యూహరచన చేస్తూ ఈ రాష్ట్రంలోని ప్రతి ఎల్.ఆర్.సి. తాను నిర్దేశించుకున్న మార్గంలో గమ్యాన్ని చేరుతుందని ఆకాంక్షిస్తున్నాను.

ఈ మాడ్యూల్ రూపకల్పనలో భాగస్వామ్యులైన కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ మరియు ఎ.పి.మాస్, బేసిక్స్ మరియు మైరాడ వారిని అభినందిస్తూ.

ఇట్లు

**మీ కమీషనర్**

అపార్డ్

# విషయ సూచిక


| క్ర.సం. | విషయము | పేజి నెం. |
|---|---|---|
| 1. | జీవనోపాధుల వనరుల కేంద్రాల ఉద్దేశ్యము – సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ఆవశ్యకత | 3-7 |
| 2. | జీవనోపాధుల వనరుల కేంద్ర సేవలు మరియు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక (తయారీ)లో అంశాలు | 8-16 |
| 3. | బహిర్గత పరిస్థితుల విశ్లేషణ | 17-22 |
| 4. | జీవనోపాధుల వనరుల కేంద్రాలకు విజన్ | 23-25 |
| 5. | జీవనోపాధి వనరుల కేంద్రం మిషన్ మరియు విలువలు | 26-30 |
| 6. | జీవనోపాధుల వనరుల కేంద్రం – మానవ వనరుల ప్రణాళిక | 31-35 |
| 7. | జీవనోపాధుల వనరుల కేంద్రాల ఆర్థిక వనరుల సమకూర్పు, నిర్వహణ | 36-38 |
| 8. | జీవనోపాధుల కేంద్రాల అంతర్గత విశ్లేషణ మరియు వ్యూహరచన | 39-46 |
| 9. | లాజికల్ ఫ్రేమ్‌వర్కుతో బి.డి.పి | 47-49 |